ప్రజాశక్తి
బుధవారం 20 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

వెలిగొండ పాజెక్టు

వచ్చేనెలలోనే 'వెలిగొండ'

- కర్నూలు జిల్లా పర్యటనలో గుర్తు చేసిన సిఎం జగన్
- నిర్వాసితులకు ప్యాకేజీలపై ఇప్పటికీ స్పష్టతలేని వైనం
- రైతుల్లో పెరుగుతున్న ఆశలు
- నిర్వాసితుల్లో ఆందోళన

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

మరో పది రోజుల్లో అక్టోబరు రానుంది. అంటే సిఎం జగన్ వెలుగొండకు పెట్టిన గడువు నెల అక్టోబరు. నాలుగు దశాబ్ధాలుగా ఈ ప్రాజెక్టు కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.1996లో దీనికి అప్పటి సిఎం చంద్రబాబు శంకుస్థాపన చేయగా ఇప్పటికీ సాకారం కాలేదు. ఇది ఇలా ఉంటే మంగళవారం కర్నూలు జిల్లా పర్యటనలో వచ్చేనెలలో వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తామని సిఎం జగన్ గుర్తు చేశారు. సిఎం జగన్ దీన్ని నాలుగేళ్లుగా ఏటా ఏదో ఒక నెలపేరు చెప్పి ప్రారంభం గడువు చెబుతూనే వచ్చారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ల గడిచినా దీని ప్రారంభంపై స్పష్టత రాలేదు. ఎట్టకేలకు ఆయన చెప్పిన అక్టోబరు రానే వస్తోంది. మరో పదిరోజులే గడువు ఉంది. వచ్చేనెలలో ఆయన చెప్పినట్లుగా వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేయాల్సి ఉంది. ఇది సాధ్యమేనా? నిజంగా రైతుల కలలు సాకారం అవుతాయా?అంటే చేయదలుకుంటే చేయవచ్చు. రైతులకు మాత్రం నీళ్లిచ్చే ప్రక్రియ సాధ్యం కాదు. కేవలం ప్రారంభించినట్లు ఆయన ఎన్నికల్లో చెప్పుకోవడానికి శిలాఫలకాన్ని ప్రారంభి ంచాల్సిందే .అంతకుమించిఏమీ చేయలేని పరిస్థితి .ఎందుకంటే శ్రీశైలం నుంచి సొరంగాల ద్వారా నీటిని తెచ్చి నింపాల్సిన వెలుగొండ డ్యాంలోనే 7వేల మందికిపైగా నిర్వాసితులున్నారు. ఇళ్లూ వాకిళ్లూ ▶ 2లో

నీటి సమస్య తీరాలంటే..

సంగమేశ్వర ప్రాజెక్టును పూర్తి చేయాలి

- సాగు, తాగు నీటి సమస్యను పరిష్కరించాలి
- మెయిన్ రోడ్డు నుంచి పీరాపురానికి రోడ్డు నిర్మించాలి
- గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలి
- సిపిఎం పాదయాత్రలో జివి. కొండారెడ్డి

పాదయాత్ర బృందానికి స్వాగతం పలుకుతున్న ప్రజలు

ప్రజాశక్తి-కొండపి

సంగమేశ్వర ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు, పోరుబాట- పాయాత్ర బృంద నాయకుడు జివి.కొండారెడ్డి డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే 12వేల ఎక రాలకు సాగునీరు, 12 గ్రామాలకు తాగునీరు అందు తుందన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాట-పాదయాత్ర 10వ రోజూ జరుగుమల్లి మండలం వర్ధినేనిపాలెం, పీరాపురం గ్రామా లలో మంగళవారం పర్యటించింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యలను పాదయాత్ర బృందం ఏకరవు పెట్టారు. పాదయాత్ర బృంద నాయకులు జివి.కొండారెడ్డి రైతులు, కూలీలు, మహిళలతో పాటు ఎస్సి కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. వర్ధినేని పాలెం, పీరాపురం గ్రామాల్లో సాగునీరు , తాగు నీటి సమస్య ఉన్నట్లు ప్రజలు పాదయాత్ర బృందం దృష్టికి తెచ్చారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న పాదయాత్ర బృందం

ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ సాగు, తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం కావాలని అంటే కొండపి నియోజకవర్గం లోని పొన్నలూరులో సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారా పొన్నలూరు, జరుగుమల్లి, కొండపి మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలకు సాగు, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం దొరకుతుందన్నారు. అదేవిధంగా భూగర్భ జల మట్టం పెరిగి పరిసరా గ్రామాల్లో తాగు, సాగు నీటి కొరత తీరుతుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ జరుగుమల్లి మండలంలోని పలు గ్రామాల్లో రహదారుల సమస్య జఠిలంగా ఉండటం దురదృష్టకరన్నారు. పాలకులు అభివృద్ధిని మరిచినంత కాలం ప్రజా సమస్యలు పరిష్కారం కావన్నారు. పలు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ▶ 2లో

కుమార్తైను ఈవ్‌టీజింగ్ చేస్తున్నారని అడిగినందుకు

తండ్రిపై కత్తితో దాడి

▶ 3లో

అమృతమూర్తికి అశ్రుతాంజలి

మా కుటుంబ దిశా నిర్దేశి, మా ఉన్నతికి ఆహర్నిశలు కృషి చేసిన మహోన్నతురాలు,
మా తల్లి గారు కీ|| శే|| శ్రీమతి ఉడుముల ఆదిలక్ష్మమ్మ గారు
అకాల మరణం మా కుటుంబానికి తీరని లోటు. మీరు చూపిన మార్గం...
మీరు నడచిన బాట... మీరు నేర్పిన విలువలతో మా జీవితాలను
ఉన్నత స్థాయికి చేర్చిన మీ జ్ఞాపకాలు సదా మాకు చిరస్మరణీయం...
మీ పవిత్రాత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ...
అశ్రునయనాలతో... మీ కుటుంబ సభ్యులు

కుమారులు - కోడళ్ళు
ఉడుముల శ్రీనివాసులురెడ్డి మాజీ శాసనసభ్యులు, కంభం - నారాయణమ్మ మాజీ ఎం.పి.పి.
ఉడుముల జగన్మోహన్‌రెడ్డి హెచ్‌పి పెట్రోల్ బంకు - పద్మ
ఉడుముల రామనారాయణరెడ్డి న్యాయవాది,మాజీ ఎం.పి.పి. - పద్మజ
ఉడుముల గురవారెడ్డి మాజీ సర్పంచ్ - విజయలక్ష్మి
ఉడుముల క్రిష్ణారెడ్డి లేటు - జాలమ్మ

కుమార్తె - అల్లుడు
అన్నపురెడ్డి సత్యవతి - తిరుపతి రెడ్డి

మనవళ్ళు - మనమరాళ్లు
ఉడుముల రాజశేఖర్‌రెడ్డి - పగడాల దీప్తి
ఉడుముల రవిశంకర్‌రెడ్డి - కొమ్మారెడ్డి ప్రవంతి
డాక్టర్ ఉడుముల అశోక్‌రెడ్డి ఉడుముల హాస్పిటల్ - కుందూరు కల్పన
ఉడుముల స్వరూపరెడ్డి యు.ఎస్.ఏ - వంగవరపు శ్రావ్య యు.ఎస్.ఏ
ఉడుముల వెంకటరెడ్డి
అన్నపురెడ్డి మాధవరెడ్డి - తిప్పిరెడ్డి శైలజ



కీ|| శే|| ఉడుముల ఆదిలక్ష్మమ్మ గారు
భర్త : కీ|| శే|| ఉడుముల వెంకటరెడ్డి గారు
మాజీ శాసనసభ్యులు, కంభం

పెద్దకర్మ : 20.9.2023 తేదీ బుధవారం కొనకనమిట్ల మండలం చిన్నారికట్ల గ్రామంలోని మా స్వగృహం నందు పెద్దకర్మ జరుగును కావున తెలియజేయడమైనది



కీ.శే. పాతకోట వెంకట కృష్ణారెడ్డి గారు
మాజి ఏఎంసీ చైర్మన్, పొదిలి
వెలిగండ్ల పంచాయితి, కొనకనమిట్ల(మండలం)
ప్రకాశం (జిల్లా)
జననం : 01-07-1979 మరణం : 25-08-2023

మనసున్న మనిషికి అశ్రునివాళి

మంచితనానికి -మారు పేరు...
అందరినీ ఆదరించే - అభిమతం
ఆప్యాయంగా పలుకరించే వ్యక్తిత్వం..
మానవీయతకు - మరోరూపు...
మా పెద్దనాన్న
కీ.శే. శ్రీ పాతకోట వెంకట కృష్ణారెడ్డి గారి
అకాల మరణం మమ్మల్ని కలచివేసింది....
వారి అకాల మరణానికి చింతిస్తూ..
వారి కుటుంబ సభ్యులకు
మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ..

ఇట్లు
పాతకోట వెంకటరెడ్డి
సర్పంచ్, మాజీ ఎం.పి.టి.సి
వెలిగండ్ల పంచాయితి,
కొనకనమిట్ల(మండలం)
ప్రకాశం (జిల్లా

పెద్దకర్మ : 20.9.2023 తేదీ బుధవారం కొనకనమిట్ల మండలం వెలిగండ్ల పంచాయితీ లోని మా స్వగృహం నందు పెద్దకర్మ జరుగును కావున తెలియజేయడమైనది

నీటి సమస్య తీరాలంటే..
సంగమేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

లేక ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారన్నారు. జరుగుమల్లి మండలం వర్ధినేనిపాలెంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా కనీసం తాగునీరు లేకపోవడం బాధకరమన్నారు. పీరాపురం పల్లెకు మెయిన్ రోడ్డు నుంచి సరైన రహదారి సౌకర్యం లేక పోవడం బాధాకరమన్నారు. రోడ్డు విస్తీర్ణం ప్రభుత్వ లెక్కల ప్రకారం ఉండాలన్నారు. కనీసం ఆటో వచ్చే పరిస్థితి కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. తక్షణమే పీరాపురం పల్లెకు రోడ్డు సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. పాదయాత్రలో వి.బాలకోటయ్య, డికెఎం.రఫీ, పి.కల్పన, కె.రమాదేవి, కె.మాల్యాద్రి, సిహెచ్.వినోద్, బి, రఘురాం, వెల్లంపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెలలోనే 'వెలిగొండ'

(మొదటి పేజీ తరువాయి)

గొడ్లు అన్నీ అక్కడే ఉన్నాయి. 11గ్రామాల ప్రజానీకం జీవిస్తోంది. వారికి ఇంత వరకూ పునరావాసం కల్పించలేదు. కాలనీల్లో ఇళ్లు కట్టించి అక్కడకు తరలించే చర్యలు ఇంత వరకూ జరగలేదు. వాళ్లను అక్కడే పెట్టి ఎలా ప్రారంభిస్తారనేది పెద్ద ప్రశ్న. వారికి ఇవ్వాల్సిన ఒన్‌టైమ్ సెటిల్‌మెంట్ ప్యాకేజీ కూడా ఇవ్వలేదు. జాబితాలే పూర్తిచేయలేదు. ఇప్పటి వరకూ 4500 మందిని ఖరారు చేశారు. వారిపైనా మళ్లీ విచారణలు, సర్వేలు ఇలా ఏదో ఒకపేరుతో తిప్పుతూనే ఉన్నారు. మరో 2.500 మంది జాబితాల్లో పేర్లులేని వారుఉన్నారు. వారిపైనా స్పష్టత లేదు.వారికి సమాధానం చెప్పేనాధుడే లేడు. నిర్వాసి తులను పూర్తిగా గాలికి వదిలేశారు. వారికి ప్యాకేజీ కోసం సుమారు 1,200 కోట్లు వరకూ నిధులు కావాలి. పునరావాసం, ఇతర పనులకు కలిపి మొత్తం రూ.2వేల కోట్లకుపైగానే ఇపుడు తక్షణం నిధులు విడుదల చేయాల్సి ఉంది. ఈ మొత్తం నిధులు విడుదల చేయకుండా.. నిర్వాసితులకు ప్యాకేజీలు ఇవ్వకుండా.. వారిని అక్కడ నుంచి తరలించకుండా ప్రాజెక్టు ప్రారంభం సాధ్యమా? అనేదీ ఆలోచించాలి. ఎన్నికల్లో ప్రచారం చేసుకునేందుకు ముందస్తు వ్యూహంగా సుంకేశు లతోపాటు మరో ముంపుగ్రామాన్ని ప్రస్తుతం తరలిస్తే చాలనే ఆలోచనకు వచ్చారు. రెండుగ్రామాలకు ప్యాకేజీలు ఇచ్చి ముందు ప్రారంభిస్తే చెప్పిన హామీ నెరవేరుతుందని భావిస్తున్నారు. మిగతా నిర్వాసితులు నీళ్లలో ఉండలేని బయటకు రావాల్సిందే. బయటకు వచ్చాక ప్యాకేజీ కోసం పోరాడాలి. అపుడు ప్రభుత్వం ఇస్తే తీసుకోవడం లేకుంటే పోరాటాలు చేయడం తప్ప మరో మార్గం లేదు. వాస్తవానికి నిర్వాసితులు ప్యాకేజీ ఇస్తే బయటకు రావడానికి సిద్ధంగానే ఉన్నారు. నిధులే రాలేదు. ఏడాది నుంచి ఇదే చెబుతున్నారు. ఏదేమైనా నిర్వాసితులకు ప్యాకేజీ ఇపుడు ప్రభుత్వానికి పెద్ద ఎజండాగా మారింది. ఇక పనులు విషయానికి వస్తే మొదటి సొరంగం నుంచి రెండో సొరంగం పూర్తిచేయాల్సి ఉంది. ఈ పనులు మాన్యువల్‌గా సాగుతున్నాయి. రెండు సొరంగాలు పూర్తి చేయాలి. ప్రస్తుతం ఒక సొరంగం నుంచి నీరిచ్చే పరిస్థితి లేదు. పనుల కోసం రెండు సొరంగాల మధ్య రంధ్రం పెట్టారు. తవ్విన మట్టిని కూడా పూర్తిగా తొలిగించాలి. మొదటి సొరంగంలో రోడ్డు వేశారు. దాన్ని తీసేయాలి. పైగా లైనింగ్ పనులు పూర్తిచేయాలి. ఇవన్నీ పూర్తిచేశాకే ప్రారంభం కావాల్సి ఉంది. నిధుల్లేకనే జాప్యం జరిగింది. అక్టోబరులో సిఎం జగన్ ప్రారంభించేనాటికి ఏస్థాయిలో పనులు పూర్తి చేస్తారో చూడాలి. నిర్వాసితులకు మాత్రం నిధులు ఇస్తే ఖాళీ చేయడానికి సిద్ధంగానే ఉన్నారు.

పురందేశ్వరి వ్యాఖ్యలు విడ్డూరం

ప్రజశక్తి-చీరాల

చంద్రబాబు జైలుకు వెళ్లిన విషయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని వైసిపి రాష్ట్ర కార్యదర్శి నీలం శ్యామ్యేల్ మోజెస్ అన్నారు. స్థానిక సెయింట్ మార్క్ కమ్యూనిటీ హాల్లో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని ఆధారలతోనే చంద్రబాబును అరెస్టు చేశారని అన్నారు. బంధువైన బాబుపై మమకారంతో పురందేశ్వరి సమర్థిస్తున్నారని అన్నారు.

పని సర్దుబాటులో అవకతవకలను సరిచేయాలి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

పని సర్దుబాటులో అవకతవకలను సరిచేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు ఎమ్మార్పీ కార్యాలయంలో ఎంఈఒ జె ప్రసాదరావును కలిశారు. సిఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇప్పటికే అనేక పోస్టులు ఖాళీ ఉండగా తిరిగి అదే పాఠశాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు డిప్యూటేషన్ వేయడం, ముల్లపాడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిని అదే కాంప్లెక్స్ పరిధిలోని ఏకునాపురం పాఠశాలకు సర్దుబాటు చేయకుండా సుదూర ప్రాంతంలో ఉన్న పిల్లిపల్లి పాఠశాలకు పంపించి గుంతచెన్నంపల్లి పాఠశాల నుంచి ఏకునాంపురం పాఠశాలకు వేరే ఉపాధ్యాయుడిని వేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఏకుమాపురం పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడిని వడ్డేపాలెం పాఠశాలకు పంపించడం ఎందుకో తమకు అర్థం కావడం లేదని అన్నారు. సాధారణ సెలవులపై వెళ్లిన ఉపాధ్యాయుల వివరాలు తెలియజేసే విధంగా ఎమ్మార్పీ కార్యాలయంలో రిజిస్టర్‌ను ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఆ మేరకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈఓ ప్రసాదరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఇర్ల కొండయ్య, ఎన్ వెంకట్రామయ్య, షేక్ బాదుషా, పఠాన్ నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఒకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

'నాడు నేడు' పనులను పూర్తి చేయండి: ఎంఇఒ

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

నాడు నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఈఒ-2 రాజాల కొండారెడ్డి అన్నారు. మండలంలోని నల్లమడుగుల పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఆనికాలపల్లి ప్రాథమిక, ఉప్పలపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం ద్వారా విద్యాభివద్ధి సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు భారతి, షేక్ నాయబ్ రసూల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అందరూ ఐక్యంగా ఉండాలి: డిఎస్‌పి

ప్రజాశక్తి-పామూరు:

రాజకీయాలకు అతీతంగా ఐక్యం గా ఉండాలని కనిగిరి డిఎస్‌పి ఆర్ రామరాజు అన్నారు. మంగళవారం సిఐ కార్యాలయంలో అన్ని రాజకీ య పార్టీల నాయకులు హిందు ముస్లిం కులపెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి రామారావు మాట్లాడుతూ చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిమజ్జనం సమయంలో మద్యం సేవించినా, మహిళలతో అసభ్యంగా ప్రవర్తించినా వారిపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్‌యాదవ్‌తోపాటు ముస్లింపెద్దలు ఖాదర్‌బాషా, గౌస్‌బాషా, రియాజ్, కొండలు, నీరుకట్టు నాయబ్ రసూల్, ఆకుపాటి వెంకటేష్, ఏడుకొండలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కనిగిరి డిఎస్‌పి రామారావు

ఏడో రోజూ నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-కనిగిరి

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడాన్ని వ్యతిరేకిస్తూ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరిలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్షలు మంగళవారం నాటికి ఏడో రోజుకు చేరుకున్నాయి. ఏడో రోజు దీక్షల్లో వెలిగండ్ల మండల టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు. బాబుతో నేను సైతం అంటూ బోర్డుపై సంతకాలు చేసేందుకు బారులు తీరారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి, మేము సైతం బాబుతో అంటూ నినాదాలతో హోరెత్తించారు.

ఆలయ ఆదాయం రూ.1.31 లక్షలు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన మెట్టపాలెం నారాయణ స్వామి ఆలయానికి ఆదివారం రూ.1,31,791 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి జి రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి దర్శనం టికెట్లు అమ్మకం ద్వారా రూ.59,690, లడ్డూ ప్రసాదం అమ్మకం ద్వారా రూ.30,080, స్వామివారి ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు దాతలు ఇచ్చిన విరాళాలు రూ.30,905, ఆలయ మహాప్రాకారం నిర్మాణానికి దాతలు ఇచ్చిన విరాళాలు రూ.11,116 వచ్చినట్లు చెప్పారు. ఇందులో శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు పామూరు మండలం, లక్ష్మి నరసాపురం గ్రామానికి చెందిన పాలకొల్లు తిరుపతిరెడ్డి, వెంకట లక్ష్మమ్మ దంపతులు రూ.14,000 విరాళం ఇచ్చినట్లు చెప్పారు. మహాప్రాకారం నిర్మాణానికి అద్దంకి మండలం, యంపరాల కంభం పాడు గ్రామానికి చెందిన పండా నారాయణస్వామి, దేవకీ దంపతులు రూ.11,116 విరాళం ఇచ్చినట్లు చెప్పారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

ప్రకాశంజిల్లా ఒంగోలు టౌన్ సుజాతనగర్ ఆరవలైను కాపురస్తులు జమ్మూ నాగేశ్వరరావు తండ్రి చెంచయ్య నకు చెందిన గుంటూరు జిల్లా పెదకాకాని సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ డాక్యుమెంటు పోయింది. ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 4338/2007 తేదీ : 10-09-2023 న ఒంగోలులోని అంజయ్య రోడ్డు లో కి వచ్చి జిరాక్స్ తీసుకొని ఇంటికి వెళ్లే క్రమంలో ఎక్కడో పడిపోయింది చుట్టుపక్కల అంతా వెతికినను దొరకలేదు దొరికిన వారు ఈ క్రింది చిరునామా గాని ఫోన్ నెంబర్ తెలియపరచవలసినది గా కోరుచున్నాను

ఇట్లు
జమ్ము నాగేశ్వరావు
తండ్రి చెంచయ్య
సుజాతనగర్, ఒంగోలు
సెల్ : 9848171346

నోటీసు
ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS No : 35/2018

సాదినేని సుబ్బారావు .... వాది
వర్సెస్
సాదినేని వెంకట్రామయ్య(డైడ్) వగైరా ..... ప్రతివాదులు

To
D5) సాదినేని రమేష్
తండ్రి లేటు వెంకట్రామయ్య, తిమ్మన్నపాలెం
కొరిశపాడు మండలం
D6) సాదినేని కిషోర్ బాబు
తండ్రి లేటు వెంకట్రామయ్య
తిమ్మన్నపాలెం, కొరిశపాడు మండలం

పై నెంబరు దావాలో 5,6, ప్రతివాదులైన సాదినేని రమేష్ మరియు సాదినేని కిషోర్ బాబు అనువారలకు దావా సమన్లు అనేకసార్లు పంపించిననూ తీసి కొన నందున దావా సమన్లు మీకు జారీ చేయ నిమిత్తం సబ్ స్టి ట్యూడ్ సర్వీస్ ద్వారా ఈ పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది కావున 5,6, ప్రతివాదులైన సాధినేని రమేష్ మరియు సాదినేని కిషోర్ బాబు అనువారలు పై కోర్టు వారి ఎదుట తేదీ 05-10-2023 న ఉదయం 10:30 కి మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోనవలసినది లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది 05.10.2023
ఒంగోలు
తేది : 19.09.2023

ఇట్లు
నాగినేని వెంకట సుబ్బారావు
వాది తరపు అడ్వకేట్
ఒంగోలు
సెల్ : 9849341212

కోర్టు నోటీసు
మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.120/2023
I.A.No. 121/2023
I.A.No.122/2023
IN
O.S.No. 149/2019

పమిడి రామారావు మరియు ఇంకొకరు ..పిటిషనర్లు/ప్లయిన్‌టిఫ్స్
వర్సెస్
పమిడి సరోజనమ్మ మరియు ఇతరులు .... రెస్పాండెంట్లు/డిఫెండెంట్లు

To
R5)పమిడి దత్తసాయి
తండ్రి లేటు రామారావు,
బండి వారి వీధి, శివాలయం వెనుక వైపు
టంగుటూరు గ్రామం మరియు మండలం,
R6)పమిడి వేణుగోపాల్
తండ్రి లేటు రామారావు, బండి వారి వీధి,
శివాలయం వెనుక వైపు, టంగుటూరు గ్రామం
మరియు మండలం,ప్రకాశం జిల్లా.

పై నెంబరులో గల ఐ.ఎలలో మీకు నోటీసు నిమిత్తం ఎన్నిసార్లు నోటీసు పంపినా నోటీసు చేరనందున శ్రీ కోర్టువారు ప్రజాశక్తి పత్రికా ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు ఈ ప్రకటనను చూసిన పిదప తేది: 25-09-2023 ఉదయం 10:30 గం.లకు మీరు గానీ లేదా మీ తరపున లాయరు గానీ కోర్టువారి ఎదుట హజరై మీకు పై తెలిపిన ఐ.ఎలలో అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపుకోవలెను. అట్లు మీరు హాజరు కాని యెడల మీకు ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి పై తెలిపిన ఐ. ఎ లను కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఒంగోలు
తేది : 17-09-2023

ఇట్లు
పంగులూరు గోవిందయ్య
వాది తరపున న్యాయవాది
ఒంగోలు

వేలం ప్రకటన
మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం.18/2019
ఇన్
ఒ.ఎస్.నెం.98/2017

శ్రీరాజమల్లేశ్వరస్వామి టెంపుల్,
గంగదేవిపల్లి గ్రామం,
రిప్రెజెంటెడ్ బై ఇట్స్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ....డిక్రీహోల్డర్/వాది
వర్సెస్
వెర్రి రామ కోటిరెడ్డి ...జడ్జిమెంట్ డెటార్/ప్రతివాది

పై డిక్రీ బాకీ మరియు ఖర్చులు వసూలు నిమిత్తం జడ్జిమెంటు డెటారు తాలూకు ఈక్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని తే. 06-10-2023 దిన ఉదయం గం॥ 10-30 ని॥ల నుండి పై కోర్టులో వేలము వేయబడును. సదరు వేలంలో పాల్గొనవలసినదిగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ (పూర్వం మార్కాపురం), దరిశి సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ ,దొనకొండ మండలం, గుడిపాడు గ్రామంలోని సర్వేనెంబరు 663/2, విస్తీర్ణం య. 3.06 సెంట్లు గల భూమికి హద్దులు :
తూర్పు : శ్రీరాజమల్లేశ్వరస్వామి దేవస్థానము భూమి
దక్షిణం : కాసుల పిచ్చమ్మ మరియు అచ్చుత చెంచు లక్ష్మమ్మ భూములు
పడమర : బొరిగొర్ల వెంకటేశ్వర్లు మరియు కోటా శ్రీనివాసరావు భూములు
ఉత్తరం : నందిరెడ్డి కోటిరెడ్డి భూమి

ఈ హద్దులలోని ప్రతివాదికి రాబడిన 5/16 వాటా అనగా సమిష్టిన ప్రతివాదికి హక్కుగల య. 0.95.5 సెంట్లు భూమి.

డి.హెచ్.ఆర్. విలువ : రూ. 2,38,750/-
అమీనా విలువ : రూ. 4,50,000/-
మార్కెట్ విలువ : రూ. 4,29,750/-

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వేలం తేది : 06-10-2023
పర్దర్ హియరింగ్ తేది : 13-10-2023

ఇట్లు
గడ్డి శ్రీనివాసులు,
డి.హెచ్.ఆర్. తరుపు న్యాయవాది
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9441125875

కూతురును ఈవ్‌టీజింగ్ చేస్తున్నారని అడిగినందుకు..

తండ్రిపై కత్తితో దాడి

- ఆసుపత్రి పాలైన బాధితుడు
- దాడి చేసిన వారిలో ఒకరు రౌడీ షీటర్
- కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

తన కూతురును ఎందుకు ఈవ్‌టీజింగ్ చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని అడిగిన తండ్రిపై కత్తితో దాడి చేసిన సంఘటన సోమవారం రాత్రి శింగరాయకొండలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. వెల్డింగ్ షాపులో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఎస్‌కె సుభానికి అబ్బాయి, అమ్మాయి సంతానం. అమ్మాయిని బొజ్జా మహేష్ (రౌడీ షీటర్), చదలవాడ సదానందం అనే ఇద్దరు గత రెండు నెలల క్రితం ఇంటి వద్ద ఈవ్‌టీజింగ్ చేస్తూ ఇబ్బందికరంగా ఉండడంతో సుభాని ఆ ఇద్దరినీ మందలించారు. సోమవారం రాత్రి 9 గంటల తర్వాత బొజ్జ మహేష్, సదానందం అనే వ్యక్తులు ఇంటి వద్దకు వచ్చి తన కూతుర్ని చూస్తూ విజిల్స్ వేస్తూ ఇబ్బందికరంగా ప్రవర్తిస్తుండంతో గమనించిన తండ్రి సుభాని వారి వద్దకు పోయి అడగగా ముందుగానే ప్లాన్‌తో వచ్చిన మహేష్, సదానందం జేబులో ఉన్న కత్తిని తీసి సుభానిపై దాడి చేయడం మొదలుపెట్టారు. సుభాని ఒంటిమీద కత్తితో పొడవడంతో రక్త గాయాలై రోడ్డుమీద పడిపోయాడు. చుట్టుపక్కల వారు 108కి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి సుభానిని కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న సీఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్ఐ టి శ్రీరామ్‌లు సుభాని నివాసముంటున్న బైరేగుమన్యం ఇంటికి వెళ్లి విచారించారు. గత కొన్ని నెలలుగా ఈవ్‌టేజింగ్ చేస్తూ పిల్లలను ఇబ్బంది గురి చేస్తున్నారని, చుట్టుపక్కల వారు పోలీసులకు తెలిపారు. అనంతరం పోలీసులు కందుకూరు ఏరియా వైద్యశాలకు వెళ్లి కత్తి గాట్లతో గాయపడిన సుభానిని పరామర్శించి జరిగిన విషయాన్ని తెలుసుకున్నారు. బొజ్జ మహేష్, చదలవాడ సదానందం ప్రతిరోజూ ఆడపిల్లలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, విజిల్స్ వేస్తూ అసభ్యకరమైన కామెంట్స్ చేస్తున్నారని తండ్రి సుభాని పోలీసులకు వివరించారు. కత్తితో దాడి చేయడంతో ఒంటి మీద దాదాపు 6పోట్లు బలమైనవి పడ్డాయని వైద్యులు వివరించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కత్తిపోట్లతో కుప్పకూలిన సుభాని, వైద్యశాలలో బాధితుడి నుంచి వివరాలు సేకరిస్తున్న పోలీసు

ఆర్‌టిసి బస్సు బోల్తా.. ఎనిమిది మందికి గాయాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

హైదరాబాదు నుంచి మార్కాపురం వస్తున్న ఆర్టీసీ ఇంద్ర బస్సు ప్రమాదవశాత్తు మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో యర్రగొండపాలెం సమీపంలోని ఎలకచెట్లు వద్ద బోల్తా పడింది. ఆ సమయంలో బస్సులో తొమ్మిది మంది ప్రయాణికులు ఉన్నారు. వారిలో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. గాయపడిన వారిలో గిద్దలూరు సమీపంలోని కొత్తపల్లికి చెందిన సోడే పోలిరెడ్డి, మార్కాపురం మున్సిపాలిటీలో పని చేస్తున్న కుమ్మరబత్తిని మంత్రయ్య, చెన్నమ్మ, భవన్ కుమార్, దొనకొండకు చెందిన మహబూబ్ బాషా, మార్కాపురానికి చెందిన యలమర్తి శ్రీనివాస్, కనిగిరికి చెందిన దారా ఆదిలక్ష్మి, ధరణిలకు గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని హుటాహుటిన 108 సహాయంతో యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్సలు అందించారు. డ్రైవర్ నిద్రమత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని క్షతగాత్రులు తెలిపారు. బస్సులో ఎక్కువ మంది ప్రయాణికులు లేనందున ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని చెబుతున్నారు. అదే బస్సులో ఎక్కువ మంది ప్రయాణికులు ఉండి ఉంటే ప్రాణ నష్టం కూడా జరిగేదని ఆందోళన వ్యక్తం చేశారు. సంఘటనా స్థలాన్ని యర్రగొండపాలెం ఎస్ఐ జి కోటయ్య పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న క్షతగాత్రులతో మాట్లాడారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బోల్తా పడిన ఆర్టీసీ బస్సు

చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

కుక్కను రక్షించబోయి ఆటో బోల్తా.. డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-పంగులూరు

ఆటోకు ఎదురుగా వస్తున్న కుక్కను తప్పించబోయి స్టీరింగ్ పక్కకు తిప్పడంతో ఆటో బోల్తా పడి డ్రైవర్ మరణించిన సంఘటన జాతీయ రహదారిపై భగవాన్ రాజుపాలెం సమీపంలో ఉన్న పెట్రోల్ బంక్ దగ్గర మంగళవారం జరిగింది. వివరాల్లోకెళ్తే పల్నాడు జిల్లా నాదెండ్ల గ్రామం నుంచి, బాపట్ల జిల్లా అద్దంకి మండలం వెంకటాపురం గ్రామానికి ఆటో బయలుదేరింది. ఆటోలు డ్రైవర్ ప్రసన్నకుమార్(27)తో పాటు, గుడిమెట్ల గోవర్ధన్, దావల వెంకీ ప్రయాణిస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం 1:30 సమయంలో ఆటో బొల్లాపల్లి టోల్ ప్లాజా దాటి, జాతీయ రహదారిపై ప్రయాణిస్తూ ఉండగా భగవాన్‌రాజుపాలెం సమీపంలోని హెచ్‌పి ఫిల్లింగ్ స్టేషన్ దగ్గరలో రోడ్డుపై ఆటో ఎదురుగా ఒక కుక్క రావటం ఆటో డ్రైవర్ ప్రసన్నకుమార్ గమనించాడు. కుక్కను రక్షించేందుకు ఆటోను పక్కకు తిప్పడంతో ఒక్కసారిగా ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ప్రసన్నకుమార్ తలకు బలమైన గాయం అయ్యింది. ప్రసన్నకుమార్ మరణించగా ఆటోలో ఉన్న గుడిమెట్ల గోవర్ధన్, దావల వెంకీకి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే వీరిని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రేణింగవరం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వినాయక చవితి ఉత్సవాలలో డిఎస్‌పి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు మండలం కోటతిప్పల గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతిని సోమవారం రాత్రి కనిగిరి డిఎస్‌పి రామరాజు కుటుంబ సభ్యులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహ కమిటీ డిఎస్‌పి రామరాజును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొండం రాజు, కత్తి తిరుపాలు, దశరథ రామరాజు, శ్రీను, సంజీవయ్య, రామరాజు, కృష్ణంరాజు, విగ్రహ కమిటీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం.. జగనన్న సంకల్పం

ప్రజాశక్తి-పొదిలి: అందరికీ ఆరోగ్యం అన్నది ముఖ్యమంత్రి జగనన్న సంకల్పమని వైసిపి సోషల్ మీడియా మండల కన్వీనర్, మండల రూరల్ గ్రామ సచివాలయాల కన్వీనర్ పేరం సుభాస్ చంద్రబోస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కుంచేపల్లి సచివాలయం పరిధిలో ఉన్న గురువాయపాలెం గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు ప్రతి ఇంటికీ వెళ్లి అందరికీ హెల్త్ చెక్ చేసి (బీపీ, సుగర్ మొదలైనవి) ఏమైనా ఆరోగ్య సమస్యలను నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ఉచితంగా ఏడు రకాల వైద్య పరీక్షలు చేస్తున్నట్లు ఎంపీపీ డివి లలిత కుమారి తెలిపారు. మండలంలోని పెదపులివర్రు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం మంగళవారం నిర్వహించారు. రోగులకు బీపీ, షుగర్, జ్వర పరీక్షలు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని ఎంపీపీ పరిశీలించారు. రోగులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, వైసీపీ నాయకులు మల్లేశ్వరరావు ఉన్నారు.

వృద్ధుడి దారుణ హత్య

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

అర్ధరాత్రి గొర్రెల మంద వద్ద నిద్రిస్తున్న వృద్ధుడిని గుర్తు తెలియని వ్యక్తులు బలమైన ఆయుధంతో కొట్టి చంపిన సంఘటన మండల పరిధిలోని ఇడుపూరు గ్రామంలో సోమవారం అర్ధరాత్రి జరిగింది. అందిన వివరాల ప్రకారం.. ఇడుపూరు గ్రామానికి చెందిన ఎస్ చెన్నయ్య(62) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ప్రతి రోజు లాగే సోమవారం రాత్రి గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న తన కుమారుడికి చెందిన గొర్రెల దొడ్డి వద్దకు తండ్రీ కొడుకులు ఇద్దరూ కలిసి మూగ జీవాలకు కాపలాగా వెళ్లారు. రాత్రి సమయంలో కొడుకు ఇంటికి పోయిన తర్వాత చెన్నయ్య ఒక్కడే మంచంపై నిద్రపోయాడు. తెల్లవారినా చెన్నయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గొర్రెల మంద వద్దకు వెళ్లి చూడగా మంచంపై రక్తపు మడుగులో పడి ఉన్నాడు. గుర్తు తెలియని వ్యక్తులు పదునైన ఆయుధంతో కొట్టి హత్య చేసినట్లు కుటుంబ సభ్యులు నిర్ధారించుకొని మార్కాపురం గ్రామీణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన గురించి తెలుసున్న మార్కాపురం ఇన్‌ఛార్జి డిఎస్పి విక్రమ్ శ్రీనివాసరావు, గ్రామీణ ఎస్ఐ ఎం వెంకటేశ్వరనాయక్‌లు సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఈ మేరకు మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్ఐ ఎం వెంకటేశ్వరనాయక్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించారు.

హత్యకు గురైన చెన్నయ్య

బైకు ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-పొన్నలూరు

స్థానిక తహశీల్దార్ కార్యాలయం సమీపంలో మోటార్ సైకిల్ ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడ్డారు. అందిన వివరాల ప్రకారం.. పాత సింగరభట్లపాలెం గ్రామానికి చెందిన శ్రీనివాసులురెడ్డి తన గ్రామానికి వెళుతున్న సమయంలో, జరుగుమల్లి మండలం వర్ధినేని పాలెం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వస్తున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పి శ్రీనివాసులురెడ్డిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీనివాసులురెడ్డి కుడికాలు ఎముక విరిగింది. క్షతగాత్రుడిని కందుకూరు ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.

యువతిపై కేసు నమోదు

ప్రజాశక్తి-దరిశి

చింతలపూడి క్రాంతి ఫిర్యాదు మేరకు షేక్ లతీఫ్ అనే యువతిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. పుచ్చలమిట్టకు చెందిన చింతలపూడి క్రాంతి, షేక్ లతీఫ్‌లు కొంతకాలంగా సహజీవనం చేస్తున్నారు. గత మూడు నెలలుగా ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో దూరంగా ఉంటున్నారు. మంగళవారం దరిశిలోని టివిఎస్ షోరూమ్ వద్ద చింతలపూడి క్రాంతి ఉండగా షేక్ లతీఫ్ వచ్చి తమ కోరిక తీర్చాలంటూ వాదనకు దిగి అసభ్యంగా మాట్లాడి తలపై కర్రతో కొట్టినట్లు క్రాంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

మృతుడు బాబూరావు

కారు, బైక్ ఢీ కొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-పామూరు

కారు, బైక్ ఢీ కొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గుంటూరు జిల్లాకు చెందిన కుదురుపల్లి బాబూరావు(60) గత కొన్ని రోజుల నుంచి పామూరు మండలం వేములపల్లి గ్రామం వద్ద జీవిస్తున్నాడు. కుదురుపల్లి బాబూరావు పొలంలో నుంచి హైవే రోడ్డు ఎక్కగా పొద్దుటూరు నుంచి కనిగిరి మీదుగా ఒంగోలు వైపు వెళుతున్న కారు వేగంగా ఢీకొట్టడంతో కారు, బైక్ పొల్లాలోకి దూసుకుపోయాయి. కుదురుపల్లి బాబూరావు అక్కడక్కడే మృతి చెందాడు. బాబురావు భార్య కుదురుపల్లి కృష్ణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేష్‌యాదవ్ తెలిపారు. ఎస్ఐ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్‌యాదవ్ తెలిపారు.

కొడుకును చూసేందుకు వెళ్తూ అనంత లోకాలకు...

ప్రజాశక్తి-పిసిపల్లి

పండగ రోజున కొడుకును చూసేందుకు బైక్‌పై ఆనందంగా బయలుదేరిన ఆ తండ్రి ఊరి మొదట్లోనే కారు ప్రమాదానికి గురై మృతిచెందిన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. మండలంలోని రామాపురానికి చెందిన చట్టి సామ్యేలు(26) హనుమంతునిపాడు మండలం మాసాయపేటలో అమ్మమ్మ గారి ఇంట్లో ఉన్న కొడుకును చూసేందుకు వెళ్తూ రామాపురం దాటిన వెంటనే కారు ప్రమాదంలో చనిపోయాడు. సామేలు కనిగిరి వైపు బైక్‌పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ కె మాధవరావు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేశారు. ఈ సంఘటన తెలియడంతో ఇటు రామాపురంలో, అటు మాసాయపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. సామేలుకు మూడు సంత్సరాల క్రితం వివాహం అయ్యి కొడుకు పుట్టిన ఆనందంలో ఈ విషాదం చోటు చేసుకోవడం అందరినీ కంట కన్నీరుపెట్టించింది.

ఆర్టీసీ బస్టాండులో ఎస్‌డబ్ల్యుఎఫ్ వార్షికోత్సవ కార్యక్రమం

ఎస్‌డబ్ల్యుఎఫ్ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ఎస్‌డబ్ల్యూఎఫ్ జెండా ఆవిష్కరణ మంగళవారం చేశారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ అధ్యక్షుడు గంగాధర్ అధ్యక్షతన 45వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. డిపో కార్యదర్శి డివివి సుబ్బారావు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భం ప్రాముఖ్యత వివరించారు. ఐక్య ఉద్యమాల నినాదంతో ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావం జరిగినట్లు చెప్పారు. కార్యక్రమంలో డిపోలోని సమస్యలపై అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడారు. డిపో అధికారులు పద్ధతులు మార్చుకొని డిపో అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులపై వేధింపులు ఆపాలని కోరారు. బాపట్ల జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కెఎంపిఎల్ కోసం అధికారులు డ్రైవర్స్‌పై వేధింపులు ఆపాలని హెచ్చరించారు. ఎన్‌డిఐ కూడా బెదిరించడం దారుణమన్నారు. జిఓ70, 71ని రద్దుచేయాలన్నారు. క్యాడర్ డ్రైంగ్ పేరుతో కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. దానిని రద్దు చేసి యధా విధిగా కార్మికులను ఎక్కడి వారిని అక్కడే ఉంచి వచ్చిన ఇబ్బందిని తొలగించాలని కోరారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసరావు, వి శ్రీనివాసరావు, ఎస్‌కె బీబీజాన్, కె కామేశ్వరరావు, వై రత్నకుమార్, బిసిహెచ్ శేఖర్, పూనాటి రామారావు పాల్గొన్నారు.

వర్క్‌షాపులో మాట్లాడుతున్న గీతమ్స్ అధ్యాపకులు శంకర్

బిజినెస్ ఎనలిటిక్స్ పై వర్క్ షాపు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ ఎంబిఎ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు బిజినెస్ ఎనలిటిక్స్ పై రెండు రోజుల వర్క్ షాపును నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణ రావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు తెలిపారు. వర్క్‌షాపులో హైదరాబాద్ గీతమ్స్ అధ్యాపకులు సిహెచ్ శంకర్, ఎంబిఎ హెచ్ఒడి ఆర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు తగ్గట్లుగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని చెప్పారు. తద్వారా ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని అన్నారు. ఆధునిక సాంకేతికతను పరిశ్రమల అవసరాలను బట్టి బిజినెస్ ఎనలిటిక్స్ లోని అనేక అంశాలను, వ్యూహాలను అమలుచేస్తే పరిశ్రమలలో గణనీయమైన వృద్ధి సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంకు ఎస్ చాంద్‌బాషా కన్వీనర్‌గా వ్యవహరించారు.

అన్న క్యాంటీన్‌లో అన్నం వడ్డిస్తున్న వేగేశన నరేంద్రవర్మ

321రోజులకు చేరిన అన్న క్యాంటీన్

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో స్థానిక సూర్యలంక రోడ్డులోని టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ 321వ రోజుకు చేరింది. మంగళవారం జమ్ములపాలెంకు చెందిన దివంగత నూతలపాటి సుబ్బారావు వర్థంతి సందర్భంగా భార్య సుబ్బరావమ్మ, కుమారుడు శేషగిరిరావు సహకారంతో 350మంది పేదలకు అన్న వితరణ చేశారు. పేదల ఆకలి తీర్చేంతటి మంచి కార్యక్రమంలో భాగస్వాములై తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలిపారు.

రామాపురం, సూర్యలంక

బీచ్‌ల కొత్త రూపుకు ప్రతిపాదనలు

పర్యాటక శాఖ రీజినల్ డైరెక్టర్ వాకా శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - వేటపాలెం

జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా సూచనలతో స్థానిక ప్రజాప్రతినిధుల చొరవతో రామాపురం, సూర్యలంక బీచ్‌లను మరింత అభివృద్ధి చేసేందుకు పర్యాటక, రెవెన్యూ శాఖల అధికారులు, బ్లూ ఫాగ్ ఆర్కిటెక్ బృందం బీచ్‌లను మంగళవారం సందర్శించారు. పర్యాటక శాఖ రీజినల్ డైరెక్టర్ వాకా శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో అధికారుల బృందం 1500మీటర్ల సముద్ర తీర భౌతిక పరిస్థితిని, జాలర్ల కనెక్టివిటీని, మత్స్యకారులకు అనుకూలమైన వ్యాపార వ్యవహారాలపై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం టూరిజంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని అన్నారు. బ్లూ ఫాగ్ గుర్తింపు పొందినట్లయితే అనేక రకాల అంతర్జాతీయ వసతులతోపాటు విదేశీ పర్యాటకుల రాక పెరుగుతుందని అన్నారు. స్వదేశీ పర్యాటకులు కూడా సురక్షితమైన

బీచ్‌లో ఆధునీకరణ ప్రతిపాదనలపై పరిశీలిస్తున్న అధికారులు

బీచ్‌లకు కుటుంబ సభ్యులతో వెళ్లేందుకు వీలు కలుగుతుందని అన్నారు. తద్వారా టూరిజం, ట్రావెల్, హాస్పిటాలిటీ విభాగాలలో ఉద్యోగ వనరులతో పాటు ఆదాయాలు పెరుగుతాయని తెలిపారు. జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని అన్నారు. సూర్యలంక, రామాపురం దేశంలోనే అత్యంత అనువైన బీచ్‌లని అన్నారు. విదేశీ స్థాయి వనరులు, సౌకర్యాలతో ఆహ్లాదకరమైన నీటి ఆటలు, వినోదాలు ఏర్పాటు చేస్తూ కొత్త రూపం కల్పించేందుకు రాష్ట్ర పర్యాటక శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తుందన్నారు. మత్స్యకారుల అభివృద్దే ధ్యేయంగా రామాపురం, సూర్యలంక బీచ్లను విదేశీ స్థాయికి పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. మత్స్యకారులకు మార్కెట్ సౌకర్యం, మత్స్య సంపద ప్రదర్శనకు క్రమ పద్ధతిలో షాపులు, పర్యాటకులను ఆకర్షించేలా ముఖ ద్వారం ఏర్పాటు చేస్తామన్నారు. సందర్శకుల వినోదానికి సురక్షిత బోటు షికార్, ఈతకొలను, వాటర్ స్పోర్ట్స్, రోలింగ్, స్కేటింగ్, చిల్డ్రన్స్ పార్కు, స్నానపు గదులు, ఓపెన్ జిమ్ సౌకర్యాలు కల్పిస్తామన్నారు. స్థానిక దేవాలయాలను అభివృద్ధి చేస్తామన్నారు. వీటిపై ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్కిటెక్ట్ సుజిత్ కుమార్, బాపట్ల తహసిల్దార్ సుధారాణి, వేటపాలెం తహసిల్దారు అశోక్ వర్ధన్, టూరిజం మేనేజర్ నాయుడమ్మ, రిసార్ట్ మేనేజర్ నాగభూషణం పాల్గొన్నారు.

దళిత యువకుడిపై దాడి చేసిన దోషులను శిక్షించాలి

ప్రజాశక్తి - బాపట్ల

కర్లపాలెం మండలం చింతయపాలెంలో దళిత యువకుడు మధుపై జరిగిన దాడిని ఖండిస్తు దళిత గిరిజన సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయం వద్ద బాధితుడి కుటుంబ సభ్యులతో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా అడిషనల్ ఎస్పీ మహేష్‌ను కలిసి బాధితుడు మధుకు న్యాయంచేయాలని కోరారు. దోషులను

ఎఎస్‌పికి ఫిర్యాదు చేస్తున్న బాధితులు

కఠినంగా శిక్షించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో అంటరానితనం నిర్మూలన రాష్ట్ర అధ్యక్షుడు జి చార్వక, మాలమహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు, కొచ్చేర్ల వినయ్ రాజ్, మాల ఐక్య సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు బండమూడి స్టాలిన్, మాల మహానాడు అధ్యక్షులు కోటి స్వామి, దార్ల రాజు, మంచాల భాగ్యరాజు, దేవరాజ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించొద్దని రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి - చెరుకుపల్లి

గత 32ఏళ్ల క్రితం చెరుకుపల్లి ఐలాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు వెడల్పు పేరుతో తొలగించడం మానుకోవాలని దళిత సంఘాల నాయకులు హెచ్చరించారు. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించే చర్యలు మానుకోవాలని కోరుతూ మంగళవారం నుండి చెరుకుపల్లి ఐలాండ్ సెంటర్లో దళిత ప్రజా సంఘాల నేతృత్వంలో రిలే

దీక్షల్లో మాట్లాడుతున్న దోవా రాంజీ

నిరాహార దీక్షలు ప్రారంభించారు. దీక్షకు జై భీమ్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు దోవా రాంజీ సంఘీభావం ప్రకటించారు. దళిత సంఘాల పోరాట ఫలితంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించే చర్యలు మానుకోకపోతే ఆందోళన లను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జై భీమ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, న్యాయవాది శ్రావణ్ కుమార్ నేతృత్వంలో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కులవివక్ష వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా కార్యదర్శి కె శరత్, పొందుగల చైతన్య, జూలాది ఇస్సాక్, పెరికల మురళి పాల్గొన్నారు.

వివోఎల ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - బాపట్ల

హెచ్ఆర్ పాలసీ అమలుకై (వెలుగు) వివోఏల 36గంటల ధర్నాలు జయప్రదం చేయాలని వివోఏల జిల్లా అధ్యక్షురాలు పుణ్యలక్ష్మి కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో మంగళవారం జరిగిన వివోఏల జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. వెలుగు డిపార్ట్ మెంట్‌లో పనిచేస్తున్న యాని మేటర్లకు హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. కాలపరిమితి జీవో రద్దు చేయాలని కోరుతూ అక్టోబర్ 10, 11తేదీల్లో బాపట్ల

సమావేశంలో మాట్లాడుతున్న పుణ్యలక్ష్మి

కలెక్టరేట్ వద్ద 36గంటల మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యానిమేటర్ల గ్రామీణ ప్రాంతంలో విశేష కృషి చేస్తున్నారని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు వివోఏలు కలిసికట్టుగా ఉద్యమించాలని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ ఐక్యంగా పనిచేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జె జ్యోతి, పి పద్మావతి, టి చిన్నికె రాధా, కె కృష్ణకుమారి, జి నాగవర్ధిని పాల్గొన్నారు.

గణేష్ పూజలు

ప్రజాశక్తి - నగరం

మండలంలోని వివిధ గ్రామాలల్లో వినయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఈదుపల్లి రామమందిరం వద్ద ఏర్పాటు చేసిన వినయక విగ్రహం వద్ద ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, ఆయన తనయుడు ఈదుపల్లి సర్పంచ్ చింతల పవన్ కుమార్‌కు వినాయక కమిటీ ప్రతినిధులు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వి మురళి,

గణేష్ పూజల్లో ఈదుపల్లి సర్పంచి చింతల పవన్‌కుమార్

అనుదీప్, చింతల సుందర బాబు, టి కృష్ణమూర్తి, పి సాయి పవన్, వై సాయి, టి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎంఇఒ

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఎంఆర్‌సి భవనంలో సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలకు సంబంధించిన వాల్ పోస్టర్లు ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వర చేతుల మీదగా మంగళవారం ఆవిష్కరించారు. బాపట్ల జిల్లా సేవాదళ్ కో ఆర్డినేటర్ ముంగర రాంబాబు మాట్లాడుతూ ఈ నెల 26నుండి 29వరకు రాష్ట్ర స్థాయిలో కళాశాలలు, పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు జరుగుతయని అన్నారు. వ్యాసరచనలో డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ విద్యార్థులకూ మానవత్వంను పెంపొందించు విద్యావశ్యకత అనే అంశం, ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్ విద్యార్థులకుకి ప్రకృతియే ఉత్తమ గురువు, 8నుండి 10వ తరగతి విద్యార్థులకు ఆచార్యదేవోభవ అనే అంశంపై పోటీలు ఉంటాయని తెలిపారు. తెలుగు, ఇంగ్లీషు బాషలలో పోటీలు ఉంటాయని తెలిపారు. వివరాలకు కొట్లబజారులోని సత్యసాయి మందిరం వద్ద సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు భానుచంద్రమూర్తి పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం చేస్తున్న రవికిరణ్

మోపిదేవి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని పేటేరు గ్రామంలోగల భూపతి ప్రసాద్ కుమారుడు భూపతి ధనుష్ (21) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామ యువకుడు మృతి చెందటం బాధ కలిగి వైసిపి కన్వీనర్ కనపర్తి రవికిరణ్ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీ మోపిదేవి వెంకటరమణ రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రవికిరణ్ తన వంతుగా రూ.5వేలను అందజేశారు. కార్యక్రమంలో వైసిపి లీగల్ సెల్ అధ్యక్షులు అల్లంశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ రావు ప్రభాకరరావు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

- కొండపి జాళ్లపాలెం రోడ్డులో చెత్తను వెంటనే తొలగించాలి
- అసంఘటిత రంగంలోకార్మికులకు కనీస వేతం అమలు చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి
- పెరిదేపిలో పాదయాత్ర బృందానికి ఘన స్వాగతం

కొండపిలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి

ప్రజాశక్తి-కొండపి

కొండపి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో రైతులు కంది పంటను ఎక్కువగా పండిస్తారని, కందులు అమ్ముకునేందుకు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి.కొండారెడ్డి తెలిపారు.ఈ నేపథ్యంలో కొండపిలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. సిపిఎం -పోరుబాట పాదయాత్ర బృందం మండలపరిధిలోని జాళ్లపాలెం, పెదకండ్లగుంట, కొండపి గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా జివి. కొండారెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం లేక పోవడంతో కందుల పండించిన రైతులు వాటిని అమ్మకొనేందుకు చాలా దూరం వెళ్లాల్సి వస్తున్నట్లు పాదయాత్ర బృందం దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. పాదయాత్ర బృందం దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. కొండపిలో కందుల కొనుగోలుకు కేంద్రం, మార్కాపురంలో మిర్చి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా కార్మికులు, కర్షకులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటున్నట్లు తెలిపారు. స్కీం వర్కర్లకు కనీస వేతనాన్ని అమలు చేయాలన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న బిల్డింగ్, ముఠా కార్మికులకు కనీస వేతనం అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వ చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య చాల జటిలంగా ఉందన్నారు. తాగు, సాగు సమస్యల పరిష్కారం వెలిగొండ, సంగమేశ్వర ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. దొనకొండ ప్రాంతంలో గుండ్లకమ్మ పై బ్రిడ్జి నిర్మించాలన్నారు. కొండపిలోని జాళ్లపాలెం రోడ్డులో చెత్త పెద్దఎత్తున పేరుకుపోయినట్లు తెలిపారు. దాన్ని వెంటనే తొలగించాలన్నారు. పెదకండ్లగుంట, జాళ్లపాలెం గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. తొలుత పాదయాత్ర బృందానికి సిపిఎం అభిమానులు కోలాట ప్రదర్శనతో ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, పూలతో స్వాగతం పలికారు. కోలాట ప్రదర్శన చూపరులకు కనువిందు చేసింది. పాదయాత్రలో వి.బాలకోటయ్య, బి.రఘూరాం, కె.రమాదేవి, పి.కల్పన, కె.మాల్యాద్రి, సిహెచ్.వినోద్, వి.ఆంజనేయులు, డికెఎం. రఫీ, సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రమేష్, కాలం సుబ్బారావు, జిల్లా కమిటీ సభ్యులు టి.తిరుపతయ్య తదిరులు పాల్గొన్నారు.

జాళ్లపాలెంలో సిపిఎం బృందం

వర్షాభావంతో... చెరువులు నిండక.. పంటలు సాగక..

- రైతులకు అవస్థలు
- నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్‌ను పూర్తి చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ జివి.కొండారెడ్డి
- 200 కిలో మీటర్లు పూర్తయిన పోరుబాటు - పాదయాత్ర

మొక్కను నాటుతున్న నాయకులు

200 కి.మీ పూర్తి చేసుకున్న పోరుబాట-పాదయాత్ర

ప్రజాశక్తి-మర్రిపూడి

వర్షాభావంతో చెరువులు నిండక.. పంటలు సాగు కాక రైతులు ఇబ్బందులకు గురవుతున్నట్లు సిపిఎం పోరుబాట-పాదయాత్ర బందం నాయకులు జివి. కొండారెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలో వెనుకబడిన మర్రిపూడి, పొన్నూరు, జరుగుమల్లి, కొండపి మండలాలకు ఉపయోగపడే సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని తక్షణం పూర్తి చేయాలన్నారు. మండల పరిధిలోని జంగాలపల్లెలో సిపిఎం ఆధ్వర్యంలో పోరుబాటు- పాదయాత్ర మంగళవారం నిర్వహి ంచారు. పాదయాత్ర 200 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జగ్గరాజుపాలెం గ్రామ సెంటర్‌లో చింత మొక్కను నాటారు. అనంతరం కొండారెడ్డి మాట్లాడుతూ పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాలు కనీస సాధారణ వర్షపాతానికి కూడా నోచలేదన్నారు. తీవ్ర అనావష్టి కారణంగా మెట్టపంటలు కూడా సాగు కాలేదని తెలిపారు. ఈ మండలాల్లో విస్తారంగా చెరువులు ఉన్నప్పటికీ కనీస వర్షపాతం లేక చెరువులు నిండక, పంటలు పండక రైతులు అల్లాడుతున్నారని తెలిపారు. నాగార్జున సాగర్ రెండవ దశ పనులను చేపట్టడం ద్వారానే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణం పనులు వెంటనే పూర్తిచేయాలన్నారు. ఈ ప్రాంతంలో నిమ్మ, పొగాకు, కంది పంటలు విస్తారంగా పండుతున్నాయని వీటి ఆధారంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. దొనకొండ పారిశ్రామిక కారిడార్‌లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన రాయితీలు, ప్రోత్సాహకాలు ఇచ్చి ప్రభుత్వం పరిశ్రమల అభివద్ధికి కషి చేయాలన్నారు. దళిత కాలనీలో కనీస వసతులు లేవని స్థానికులు బందానికి వివరించారు. తమ కాలనీలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కషి చేయాలని పాదయాత్ర బందానికి విజ్ఞప్తి చేశారు. పాద యాత్రలో కంకణాల ఆంజనేయులు, వెల్లంపల్లి ఆంజనేయులు, పి.కల్పన, పి. రమాదేవి, బి.రఘురామ్, వి.బాలకోటయ్య, డికెఎం. రఫీ, కె. మాల్యాద్రి, సిహెచ్. వినోద్, సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రమేష్ పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు లాయర్ల నిరసన

కోర్టు సెంటర్‌లో నిరసన తెలియజేస్తున్న లాయర్లు

ప్రజాశక్తి-ఒంగోలు

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమమని టిడిపి నాయకులు రాయపాటి రవీంద్రనాధ్ విమర్శించారు. మంగళవారం నాడు స్థానిక కోర్టు సెంటర్ లో జరిగిన లాయర్ల నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీమెన్స్ కంపెనీ నేతృత్వంలో జరిగిన స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా రాష్ట్రంలో వేలాది మంది ఉద్యోగాలు పొందారన్నారు. లక్షలాదిమందికి శిక్షణ లభించిన వైనాన్ని గుర్తు చేశారు. ఈ ప్రక్రియలో అవినీతి అక్రమాలు జరిగాయన్న అభియోగంలో నిజం లేదన్నారు. ప్లకార్డులు చేపట్టిన లాయర్ల నిరసన కార్యక్రమంలో ములకలపల్లి అజయ్ బాబు,గోనుగుంట శ్రీకాంత్, సిరిగిరి సరళ,గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు ..

జీవనోపాధికి పండ్ల బండి అందజేత

పండ్ల బండి అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సూర్యశ్రీ వికలాంగుల ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేద మహిళ జీవనోపాధికి పండ్ల బండిని అందజేశారు. చిన్నారి ఏకాంబరం జ్యోతిశ్రీ తల్లి మరణించగా తండ్రి వదిలేసి అనాధను చేశాడు. ఒంగోలు గోపాల్ నగరంలో పెంపుడు తల్లి దగ్గర ఉంటుంది. సూర్యశ్రీ వికలాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ షేక్ సర్దార్ బాషా తన వద్దకు వచ్చిన పాప పరిస్థితిని ఆలోచించి పాపని పోషిస్తూ పెంచుతున్న నిరుపేదరాలైన వద్దురాలి జీవనోపాధికి రూ.15వేలతో పండ్ల బండిని మంగళవారం ట్రస్ట్ ఆవరణలో ఆమెకి అందజేసారు. అనంతరం జ్యోతిశ్రీ పుట్టిన రోజు వేడుకలను ట్రస్ట్ కార్యాలయంలో ఘనంగా జరిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ సర్దార్ బాషా, షహనాజ్, ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్, మండవ సుబ్బారావు, నేరెళ్ళ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు పొదిలిలో 'స్పందన'

- కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పొదిలిలోని శ్రీ సాయి బాలాజీ కళ్యాణ మండపంలో బుధవారం బుధవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. స్పందన కార్యక్రమాన్ని పొదిలి మండలంలోని ప్రజలందరూ హాజరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి బుధ, శుక్రవారాలలో ప్రతి మండలంలో స్పందన కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. అందులో భాగంగా ఈనెల 20న బుధవారం పొదిలి, ఈనెల 22న దర్శి, ఈనెల 27న యర్రగొండపాలెంల, ఈనెల 29న నాగులుప్పలపాడు మండలంలో స్పందన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఆయా మండలాలలో జరిగే స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

ఎల్ఐసి ఎఒఐ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకట్రావు

బి వెంకట్రావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎఒఐ) నెల్లూరు డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఒంగోలు బ్రాంచికి చెందిన బి. వెంకటరావు ఎన్నికయ్యారు. నెల్లూరు సిఐటియు జిల్లా కార్యాలయంలో ఎఒఐ నెల్లూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం మంగళారం నిర్వహించారు. ఈ సమావేశంలో బి. వెంకట్రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డివిజన్ అధ్యక్షుడు బెజవాడ శివయ్య తెలిపారు. ఇప్పటివరకు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న రాజశేఖర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన నేపథ్యంలో ఆ స్థానంలో బి.వెంకటరావును ఎన్నుకున్నారు. బి. వెంకట్రావు గతంలో ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కార్యదర్శిగా, సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు.

9న ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్

ఎల్ఐసి సంస్థ పరిరక్షణ, పాలసీదారుల ప్రయోజనాలు, ఏజెంట్ల డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 9న దేశంలోని అన్ని జోనల్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలను నిర్వహించాలని ఎల్ఐసి అఖిలభారత కమిటీ నిర్ణయించింది. అందులో భాగంగా అక్టోబర్ 9న సౌత్ సెంట్రల్ జోన్ కి ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాలో రాష్ట్రం నుంచి ఏజెంట్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి. కోటేశ్వరరావు, జి. రవి కిషోర్ పిలుపునిచ్చారు. నెల్లూరు డివిజన్ ఇసి సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు.

తండాలో కొండచిలువ కలకలం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మండలంలోని పెద్ద పిఆర్‌సి తండాలోని పంట పొలాలల్లో కొండ చిలువ సంచరిస్తోంది. పెద్ద పిఆర్‌సి తాండాకు చెందిన దేశావత్ లాలీ బాయి పంట పొలాలల్లో మేకలను మేపుతుండగా హఠాత్తుగా మేకల సమూహంపై దాడి చేసి ఒక మేకను చంపింది. గత సంవత్సరం నుంచి ఆ పరిసర ప్రాంతాలోనే అది సంచరిస్తున్నట్లు గిరిజనులు తెలిపారు. కొండచిలువ 25 అడుగుల మేర పొడవు ఉన్నట్లు తెలిపారు. దాని వల్ల రైతులకు, పశువులకు హాని కలగకుండా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పొలాల్లో సంచరిస్తున్న కొండచిలువ

శివలీలను విఓఎగా కొనసాగించాలి

శింగరాయకొండ వెలుగు కార్యాలయం ముందు మహిళల ఆందోళన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండల కాంప్లెక్స్‌లో ఉన్న వెలుగు కార్యాలయం వద్ద మంగళవారం మహిళలు ఆందోళన దిగారు. మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీలోని తిరుమల పట్టాభినగర్‌లో వెలుగు విఓఎగా పని చేస్తున్న పొట్లూరు శివలీలను తొలగిస్తున్నారని తెలుసుకొని మహిళలు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకున్నారు. ఎంపిటిసి బాపట్ల రమణమ్మ ఆధ్వర్యంలో మహిళలంతా కార్యాలయం వద్దకు చేరుకొని. విఓఎను తొలగించవద్దని, కొన్ని సంవత్సరాలుగా తమ ప్రాంతంలో అందరికీ వెలుగు కార్యాలయం నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆమె చూస్తున్నారని వివరించారు. శివలీలను విఓఎగా కొనసాగించాలని ఓ పక్క ఆందోళన చేస్తున్న మహిళలు కార్యాలయానికి వెళ్లగా,

వెలుగు కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న మహిళలు

నూతనంగా అధికారులు నియమించకుండానే అదే కార్యాలయంలో కొమరగిరి రాధా అనే మహిళ విఓఎగా విధులు నిర్వహిస్తూ కార్యాలయంలో ఉండటం విశేషం. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు దాదాపు 200 మంది మహిళలు కార్యాలయం వద్దకు వచ్చి ఆందోళన నిర్వహించారు. ఏపిఎం జయరాం అక్కడకు చేరుకొని మహిళలు చేస్తున్న ఆందోళన గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామైక్య సంఘం ఇచ్చిన తీర్మానం ప్రకారమే ఉన్నత స్థాయి అధికారులకు పంపించి వారి సూచన మేరకు విఓఎ నియామకం చేపడతామన్నారు. గ్రామైక్య సంఘం శివలీలను నియమించమని తీర్మానం ఇస్తే వెలుగు అధికారులు మాత్రం కొమరగిరి రాధాకు ఆ ఉద్యోగం ఇవ్వటంపై అక్కడ ఉన్న మహిళలంతా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎపిఎం జయరామ్ మాత్రం ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని వివరించారు. సోమరాజుపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మధ్య ఉన్న విభేదాలు మహిళలను సైతం రెండుగా విభజించి ఇలా ఆందోళన చేయటం చర్చనీయాంశంగా మారింది.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-పొన్నలూరు

పొన్నలూరు మండలంలోని ముండ్లమూరివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల నియోజకవర్గ జిల్లా స్థాయి ఆటల పోటీలలో ఎంపికైన విద్యార్థులకు అభినందనసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ శివరామకష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా చైర్మన్ గోరంట్ల కేశవరావు, చెక్క కేశవరావు, కొండేపి విశ్వేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఆరుగురు ఎంపిక అయ్యారు. పోటీలలో పాల్గొనే విద్యార్థులకు ఖర్చులు, పరికరాలను అందజేస్తామని ముల్లమూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలి

ప్రజాశక్తి - చెరుకుపల్లి (అమర్తలూరు)

మండలంలోని వరి పొలాలపై అక్కడక్కడ ఆకు ముడత పురుగు ఆశించిందని, రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఎఒ ఉయ్యూరు లోకేశ్వరి సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని వరి పొలాలు ఆమె మంగళవారం పరిశీలించారు. ఆకు ముడత పురుగు నివారణకు క్లోరి ఫైరిపాస్ 250 ఎంఎల్ ఒక ఎకరానికి పిచికారి చేయాలని లేదా ఇస్పేట్ 320 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలని సూచించారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులు పంట నమోదు, ఈ కేవైసీ చేయించాలని కోరారు.

పౌష్టికాహారంపై అవగాహన

రేపల్లె : గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పిస్తున్నామని అంగన్వాడీ కార్యకర్తలు కె ఝాన్సీరాణి, కె నాగమణి, కె సాయి సుధా తెలిపారు. మండలంలోని బేతపూడి పంచాయతీలో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి - నగరం

మండలంలోని పూడివాడలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు బాపట్ల జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఆధ్వర్యంలో నాచురల్ ఫామింగ్ అసిస్టెంట్ లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన మాస్టర్ ట్రైనర్ ప్రసాద్ సలహా సూచనలు చేశారు. పూడివాడ రైతు భరోసా కేంద్రం విలేజ్ అసిస్టెంట్ శివశంకర్ సహకారంతో పూడివాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన గుగ్గిలం వెంకట సుబ్బారావు 5ఎకరాలలో గత 38వారాల నుండి పక్రృతి వ్యవసాయంపై పొలం బడి నిర్వహించారు. మొత్తం 52పొలం బడి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటికీ 38పొలం బడులు నిర్వహించారు. ప్రతి సోమవారం పొలం బడి నిర్వహించి రైతులకు మిత్ర, శత్రు పురుగుల అవగాహన కల్పిస్తున్నారు. శత్రు పురుగుల నివారణకు కషాయాలు తయారు చేసే విధానం నేర్పిస్తున్నారు. ఇలా చేయడం ద్వారా రైతులు పక్రృతి వ్యవసాయంపై మొగ్గు చూపే అవకాశం ఉందని అన్నారు. పొలం బడులలో చుండూరు, అమర్తలూరు, చెరుకుపల్లి, బట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు యునిట్ల నుండి ఇన్చార్జులు, ప్రాజెక్టు రిసోర్స్ పర్సన్స్, పూడివాడ యునిట్ ఇన్చార్జ్, నీడ్ ఫార్మర్స్, రైతులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

కషాయం తయారీపై రైతులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ స్వామి

ఎమ్మెల్యే డాక్టర్ డోలా పూజలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని రైల్వే రోడ్‌లో ఆర్యవైశ్య గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్ణ గణపతి విగ్రహాన్ని కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైల్వే రోడ్‌లో ఏర్పాటు చేసిన ఈ విగ్రహం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చీమకుర్తి కష్ణ, ఇమ్మడిశెట్టి రామారావు, కోటా శ్రీనివాసరావు, సుదర్శ ప్రసాదరావు, మల్లెబోయిన భాస్కర్, దాసరి యానాదిరావు, కొత్తూరు విజయకుమార్, కనిగిరి వెంకటేశ్వర్లు, గణేష్ విగ్రహ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

కిశోర బాలికల ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మండలంలోని నాయుడుపాలెం అంగన్‌వాడీ పరిధిలో పోషకాహార మాసోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపాలెం ఎస్సీ అంగన్‌వాడీ కార్యకర్త ముండ్ల ప్రసన్న మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే అనేక రకాల వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చన్నారు. ముఖ్యంగా రక్తహీనత వంటి వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు అన్నారు. కిశోర బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. అనంతరం కిషోర బాలికలతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ముండ్ల ప్రసన్న, జయమ్మ, కాషమ్మ, కిషోర బాలికలు పాల్గొన్నారు.

6వ రోజు టిడిపి రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-కొండపి

ఆధారాలు లేని కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అక్రమ అరెస్టు చేయడం వైసిపి ప్రభుత్వ పిరికిపంద చర్య అని కొండపి శాసన సభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి విమర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు చేస్తున్న రిలే నిరసన దీక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొండపి మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసినకార్యక్రమంలో ఎమ్మెల్యే స్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా నియోజకవర్గంలోని నాయకులు, మహిళలు సంతకాల సేకరణ చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు, జైభీమ్ నాయకులు, తదితర పార్టీ నాయకులు సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు జి.రామయ్యచౌదరి, రాష్ట్ర నాయకులు వసంతరావు, రావిపాటి సీతమ్మ, ఒంగోలు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు పోటు పెదబాబు, కొండపి మండల పార్టీ అద్యక్షులు బి యలమందనాయుడు, కార్యదర్శి ఆరెతోటి బాబురావు, బత్తుల నారాయణస్వామి, నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, ఆరు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, నియోజకవర్గంలోని వివిద హోదాల్లో ఉన్న నాయకులు, మండల మహిళా అద్యక్షులు బొద్దులూరి ప్రసన్నలక్ష్మి, కొత్త మంగమ్మ, మండల యూత్ అధ్యక్షులు కాలేషా, నాయకులు పాల్గొన్నారు. **మార్కాపురం :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ టిడిపి ఆధ్వర్యంలో స్థానిక తర్లపాడు రోడ్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరం కొనసాగుతోంది. మంగళవారం నాటి దీక్షలో మార్కాపురం నియోజకవర్గం నుంచి ఆ పార్టీకి చెందిన వందలాది మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుపై కేసులన్నీ అక్రమమే అన్నారు. చంద్రబాబుకు అండగా రాష్ట్ర ప్రజలందరూ ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్.మౌలాలి, ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనిఎ=ాసులు, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం

గిద్దలూరులో అరగుండుతో నిరసన తెలుపుతున్న దృశ్యం

కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, టిడిపి రాష్ట్ర నాయకులు డి మస్తానయ్య, పి లక్ష్మీనారాయణ, మట్టం వెంకటేశ్వర్లు, ఆ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **గిద్దలూరు:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ రిమాండ్‌ను ఖండిస్తూ పట్టణంలోని క్లబ్ రోడ్డులో జరుతున్న రిలే నిరాహార దీక్షలు 6వ రోజుకు చేరుకున్నాయి. బాబుకి తోడుగా నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ సోదరులు సోమవారం నాడు రిలే దీక్షలను కొనసాగించారు. ఈ సందర్భంగా ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివద్ధి సంక్షేమం చేయటం చేతకాని ముఖ్యమంత్రి అక్రమ కేసులు, భౌతిక దాడులు చేస్తూ రాష్ట్రంలో అరాచక పాలన చేస్తున్నారని విమర్శించారు. ఈ దీక్షా శిబిరం వద్ద టిడిపి వీరాభిమాని షేక్ అహ్మద్‌బాషా అరగుండు గీయించుకొని నిరసన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ పెద్ద మస్తాన్, పార్లమెంట్ నాయకులు షేక్ మహబూబ్ బాషా, షేక్ అబ్దుల్లా హై, షేక్ మదార్ వలి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తోట మహాలక్ష్మి, పట్టణ కౌన్సిలర్లు పాలుగుళ్ళ శ్రీదేవి, బిల్లా జయలక్ష్మి, బొంతా లక్ష్మిదేవి, సయ్యద్ రహమత్‌బీ, చిటికెన లలిత పట్టణ నాయకులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు. **యర్రగొండపాలెం** :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం దుర్మార్గమని నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ యర్రగొండపాలెంలో టిడిపి నాయకులు మంగళవారం చేపట్టిన నిరసన నిరాహార దీక్షలను ఉద్దేశించిన ఆయన మాట్లాడుతూ ఎలాంటి తప్పు చేయకపోయినా తప్పుడు కేసులు బకాయించడం తగదన్నారు. చంద్రబాబు నాయుడురు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్, టిడిపి నాయకులు డాక్టర్ మన్నె రవీంద్ర, చేకూరి సుబ్బారావు, ఏరువ మల్లిఖర్జునరెడ్డి, కామేపల్లి వెంకటేశ్వర్లు, శనగా నారాయణరెడ్డి, చిట్టేల వెంగళరెడ్డి, షేక్ మస్తాన్‌వలి, షేక్ ఇస్మాయిల్, షేక్ వలి, గురిజేపల్లి జిలాని, తోటా మహేష్ నాయుడు, షేక్ జిలాని, చేకూరి ఆంజనేయులు, లక్ష్మయ్యతో పాటు వికలాంగులు పాల్గొన్నారు. **కంభం రూరల్:** తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు మంగళవారం బాబుతో మేము పోస్టుకార్డు కార్యక్రమాన్ని కంభం మండల అధ్యక్షులు తోట వెంకట శ్రీనివాసరావు, నూరుల్లా ఖాదిరి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి అధినేతకు మద్దతుగా 'ఇన్నాళ్ళూ మీరు మాకు అండగా ఉన్నారు, ఇప్పుడు మేము మీకు అండగా ఉంటాం' అని చంద్రబాబుతో చెప్పండి అనే పోస్టుకార్డును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కంభం మండలం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. **దరిశి :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జైలునుండి విడుదల అయ్యేంత వరకు పోరాటాలు ఆగవని దరిశి మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు అన్నారు. దరిశిలో 6వరోజు రిలే నిరాహార దీక్షలను దరిశి మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు అన్నారు. అంతకముందు దరిశి బస్టాండ్‌లో బస్సులో ప్రయాణికులకు కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, బొమ్మిరెడ్డి ఓబులురెడ్డి, పట్టణ అధ్యక్షులు యాదగిరి వాసు, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి వేణుబాబు, నాయకులు పుల్లలచెరువు చిన్న, వెంకటస్వామి, నాగరాజు, మారెళ్ల వెంకటేశ్వర్లు, సంగా తిరుపతిరావు, శోభారాణి, కోటేశ్వరరావు, దారం సుబ్బారావు, సందు రామయ్యలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

బుధవారం 20 సెప్టెంబర్ 2023

కొనసాగుతున్న టిడిపి రిలే నిరాహార దీక్ష

- కారంచేడులో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన
- పర్చూరులో విభిన్న ప్రతిభావంతుల నిరసన
- రేపల్లెలో టిడిపి నేతలకు 141నోటీసులు

బాపట్ల దీక్షల్లో వేగేశన నరేంద్రవర్మ

పర్చూరు దీక్షల్లో విభిన్న ప్రతిభావంతులు

ప్రజాశక్తి - బాపట్ల

చంద్రబాబు అక్రమ అరెస్టు, కక్షపూరిత రాజకీయాలకు నిరసనగా టిడిపి ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఐటీడిపి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేశారు. దీక్షలో పాల్గొన్న టిడిపి నాయకులకు, కార్యకర్తలకు నరేంద్ర వర్మ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

కారంచేడు : టిడిపి సీనియర్ నాయకులు ఎఎంసి మాజీ చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి అధ్యక్షతన కళ్లకుగంతలతో విన్నూత్నంగా మంగళవారం నిరసన చేపట్టారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా 11వ రోజు నిరసన చేశారు. కార్యక్రమంలో కంభంపాటి నరేంద్ర, పోతిని వెంకటేశ్వర్లు, పాతూరి ఆదిలక్ష్మి, కొల్లా భాస్కరరావు, శివరాం, గద్దె సుబ్బయ్య, తాళ్లూరు అనిల్ కుమార్, సాయి కృష్ణ పాల్గొన్నారు.

అద్దంకి : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో స్థానిక రామాటాకీస్ స్థలంలో 7వ రోజు రిలే నిరాహార దీక్ష మంగళవారం చేశారు. బల్లికురువ మండలానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కూర్చున్నారు.

భట్టిప్రోలు (వేమూరు) : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా వేమూరులో 7వ రోజు మంగళవారం నిరాహార దీక్ష చేశారు. దీక్షలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగు తుందన్నారు. చంద్రబాబుకు సంఘీభావంగా శాంతియుత ధర్నాలను కూడా పోలీసులు నిలువరిస్తూ జగన్‌రెడ్డి భజన చేస్తున్నారని అగ్రహ వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు మైనేని మురళీకృష్ణ, కనగాల మధుసూదన్ ప్రసాద్, సాయిబాబా పాల్గొన్నారు.

చీరాల : స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందని ఆధారాల లేకుండానే అరెస్టు చేయటం, రిమాండ్ విధించడం దుర్మార్గమని టిడిపి ఇంచార్జి ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక కొత్తపేట టిడిపి కార్యాలయంలో రిలే నిరాహార దీక్షలు 7వ రోజుకు చేరుకున్నాయి. అంగిరేకుల వెంకటేశ్వర్లు, కనకరాజు, జగదీష్, శ్రీనివాసులు, ఆంజనేయులు, హరిబాబు, శేషగిరి, నారాయణరావు, సోమయ్య, ఉపేంద్ర, శ్రీకాంత్, ఏసుబాబు, చిన్న, నరసింహారావు, కిషోర్, రాజు, తేజ, బాలాజీ, కాళిదాస్, బాలకృష్ణ, వీర్లంకరెడ్డి పాల్గొన్నారు.

పర్చూరు : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరశిస్తూ స్థానిక టిడిపి కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతులు నిరసన వ్యక్తం చేశారు. విభిన్న ప్రతిభావంతులకు మోటారు బైకులు ఇచ్చి స్వతంత్రంగా గౌరవంగా జీవించే అవకాశాలు కల్పించారని అన్నారు.

రేపల్లె : రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేస్తూ ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తూ ఆనందం పొందుతున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి అనగానీ శివప్రసాద్, టిడిపి మండల అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు ఆరోపించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉప్పాల సాంబ శివరావు, కొలసాని రాము, కమతం శివ సుబ్రహ్మణ్యం, నాగశ్రీ, కుంభ తిరుపతయ్య, వేమూరి అజయ్, పులిగడ్డ పవన్, వెంకట్, నాదేశ్వరరావు, చిరంజీవి, ధర్మతేజ పాల్గొన్నారు.

టిడిపి నేతలకు 141 నోటీసు

ప్రజాశక్తి - రేపల్లె

టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక ఎంఎల్ఎ సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్, టిడిపి మండల అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, తెలుగు యువత నాయకులు కొలసాని రాము, బీసీ విభాగం నాయకులు జీవి నాగేశ్వరరావుకు పోలీసులు 141నోటీసులను మంగళవారం అందజేశారు.

23న మండల సమావేశం

ప్రజాశక్తి- సంతమాగులూరు

ఈనెల 23న మండల పరిషత్ సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీవో సిహెచ్ కృష్ణ తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయం, విద్యుత్, ఐసిడిఎస్, విద్య, ఆరోగ్యం, సాగునీరు, త్రాగునీరు, పంచాయతీరాజ్, హౌసింగ్, వెలుగు, ఉపాధి హామీ తదితర శాఖలపై సమీక్ష సమావేశం జరుగుతుందన్నారు. సంబంధిత అధికారులు అభివృద్ధి కార్యక్రమాలపై నివేదికలను ముందుగా తమకు అందజేయాలని కోరారు.

నేడు పివి పాలెంలో జగనన్నకు చెబుదాం

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం పిట్టలవానిపాలెం టిటిడి కళ్యాణ మండపంలో జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి ఏవిఎస్ఎన్ మూర్తి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 20న బుధవారం క్షేత్రస్థాయిలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రజా దర్బార్‌కు కలెక్టర్ పి రంజిత్ బాషా, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రేపల్లె తహశీల్దారుగా శ్రీచరణ్

ప్రజాశక్తి - బాపట్ల

జి శ్రీచరణ్

బాపట్ల ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న జి శ్రీచరణ్ రేపల్లె తహసిల్దారుగా బదిలీ అయినట్టు తెలిసింది. బాపట్ల డిప్యూటీ తహసిల్దారుగా పనిచేస్తూ బాపట్ల, పిట్టలవానిపాలెం మండలాల తహసిల్దారుగా అదనపు బాధ్యతలు నిర్వహించారు. తాజాగా బాపట్ల ఆర్డిఓ కార్యాలయంలో అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఆయన పదోన్నతిపై రేపల్లె తహసిల్దారుగా బదిలీపై వెళ్తున్నారు.

ఎడాపెడా విద్యుత్ కోతలు

సబ్‌స్టేషన్లో సిబ్బంది మద్యం తాగుతూ వదిలేసిన మద్యం గ్లాసులు

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

మండలంలోని వల్లాపల్లి సబ్ స్టేషన్ పరిధిలో వల్లాపల్లి, అంబడపూడి, గుంటుపల్లి గ్రామాలకు కరెంటు సరఫరా చేసే విద్యుత్ ఉపకేంద్రం వల్లాపల్లి పవర్ ఆఫీసులో అనదిఅధికారికంగా రోజుకి 15నుండి 20సార్లు కరెంటు కటింగ్ చేస్తున్నారు. దీనితో రాత్రి వేళలో పసిపిల్లలు, వృద్ధులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యుత్ కేంద్రానికి ఫోను చేస్తే స్విచ్ ఆఫ్, నో కవరేజ్ ఏరియాలో ఉందనో చెబుతుందని ప్రజలు వాపోతున్నారు. సోమవారం రాత్రి సమయంలో దాదాపుగా 2గంటలకు కరెంటు సరఫరా ఆపివేశారు. కారణం తెలుసుకునేందుకు ప్రజలు పవర్ ఆఫీసుకు పోన్ చేశారు. కానీ ఫోన్ పనిచేయలేదు. మార్టూరు 132కెవి స్టేషన్‌కు ఫోను చేస్తే అక్కడి సిబ్బంది తాము ఎలాంటి కరెంటు కటింగు పెట్టలేదని సమాధానం చెప్పారు. దీనితో కొంతమంది ప్రజలు సబ్ప్టేషన్ వద్దకు వెళ్లి చూశారు. కరెంటు ఆఫీస్ ఇబ్బంది జాలీగా మందు కొడుతూ దర్శనమిచ్చారు. ఇదేమిటి కరెంటు సరఫరా నిలిపివేసి డ్యూటీలో మీరు మందు తాగడం మంచిది కాదని చెప్పిన ప్రజలపై రాయలేని బాషలో దుర్భాషలాడుతూ మీ గ్రామాలు కరెంటు ఇవ్వము దిక్కున్న చోట చెప్పుకోండని బెదిరించారు. ఉన్నతాధికారులు కూడా తమను ఏమి చేయలేరంటూ ప్రజల మీదే తిరగబడటం విస్మయానికి గురిచేసింది. ఇక్కడ పనిచేసే వాచ్మెన్ మొత్తం తానే చూసుకుంటాను, అంతా తన ఇష్టం అంటూ ప్రజలను అతను బూతులు తిట్టాడు. దీనితో ఉన్నతాధికారులకు ఫోనులో పిర్యాదు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఫోన్ పనిచేయకపోవడంతో ప్రజలు సబ్ స్టేషన్ నుండి వెనుతిరిగి వెళ్లారు.

మంచినీటి బావికి మరమ్మతులు

మరమ్మతులు చేసి వాడుకకు సిద్ధం చేసిన దశాబ్దాల నాటి బావి

ప్రజాశక్తి - పంగులూరు

ఒకప్పుడు గ్రామం మొత్తానికి మంచి నీటిని అందించిన బావి పాడుబడి ఉంది. దీంతో ఆ బావిని రోటరీ క్లబ్ మరమ్మతులు చేయించి మళ్లీ వాడుకలోకి తెచ్చింది. పంగులూరు గ్రామంలోని పోలేరమ్మ గుడి దగ్గర ఉన్న మంచినీటి బావి ఒకప్పుడు గ్రామం మొత్తానికి దాహార్తిని తీర్చేది. 1941లో అప్పటి పంగులూరు సర్పంచి బాచిన వీర రాఘవయ్య, ఉప సర్పంచ్ రావూరి బల్లెయ్య ఆధ్వర్యంలో ఈ బావిని నిర్మించారు. అప్పటి నుండి చాలా కాలం వరకు ఈ బావి నుండి మంచినీళ్ల పొందేవారు. తరువాత కాలంలో ఈ బావి వాడుక తగ్గిపోయి పాడుబడి పోయింది. బావి ఒడ్డు, బేసిన్ పూర్తిగా ధ్వంసమై పోయింది. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రూ.60వేల వ్యయంతో బావి బేసిన్‌కు పూర్తి మరమ్మత్తులు చేశారు. 8దశాబ్దాల చరిత్ర గలిగిన బావి రోటరీ గంగ ద్వారా గ్రామ ప్రజలందరికీ మంచి నీటిని అందించేందుకు తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు కరణం హనుమంతరావు, రోటరీ కన్వీనర్ చిలుకూరి వీరరాఘవయ్య, కోశాధికారి గుర్రం ఆంజనేయులు తెలిపారు.

నాలుగు క్వింటాళ్ల బియ్యం పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని వివిధ ప్రాంతాలలో నెలకొల్పిన వినాయకుని మందిరాలకు పీఎస్ఆర్ ఫిషరీస్ అండ్ కో ఆధ్వర్యంలో 25కేజీల రైస్ బ్యాగులను దాదాపు నాలుగు క్వింటాళ్ల బియ్యాన్ని మంగళవారం పంపిణీ చేశారు. ఈ బియ్యం బ్యాగులను నిమజ్జనం అనంతరం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో అన్న ప్రసాదానికి వినియోగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొప్రైటర్ పి శ్రీనివాసులు, నవషా, సురేష్, రెడ్డి, చంటి పాల్గొన్నారు.

గణేష్ పూజలు చేస్తున్న శ్రీనివాసులు

ఆటల పోటీల్లో గెలుపొందిన విభిన్న ప్రతిభావంతులు

వికాలంగ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పర్చూరు

సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడా పోటీలను బాపట్ల మున్సిపల్ హైస్కూలు ప్రాంగణంలో మంగళవారం నిర్వహించారు. పోటీల్లో పర్చూరు మండలం నాగులపాలెం ఎస్ఎన్ఆర్ఏ బధిరుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలకు 8 బహుమతులు సాధించారు. జూనియర్స్ బాలుర విభాగం రన్నింగ్‌లో శ్రీనాధ్, బ్లెస్సీబాబు, బాలికల విభాగంలో ముషారత్, సీనియర్స్ బాలుర విభాగంలో షార్ట్‌పుట్‌లో మదన్‌మోహన్‌కు ప్రధమ బహుమతి, లాంగ్‌జంప్‌లో అశోక్‌కు ప్రధమ బహుమతి, జావలిన్‌త్రో బాలికల విభాగంలో ప్రధమ బహుమతి సాధించారు. విజేతలను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

హిందీ పుస్తకాలు అందజేస్తున్న హనుమంతరావు

హిందీ కవుల పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - పర్చూరు

హిందీ వారోత్సవాలలో భాగంగా మండలంలోని ఉప్పుటూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హిందీ దస్తూరి పోటీలు నిర్వహించారు. హిందీ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు హనుమంతరావు సేకరించిన ప్రాచీన హిందీ కవుల చిత్రపటాల పుస్తకాలను హెచ్ఎం వసుంధర దేవి, వైఆర్ పాఠశాల హెచ్ఎం రాజశేఖర్ ఆవిష్కరించారు. ఇతర రాష్ట్రాలకు వెళ్ళినప్పుడు భాష సమస్య వస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు హిందీ నేర్చుకుంటే ఆ సమస్య ఉండదన్నారు. హిందీ భాషలో అనేక ఉపాధి అవకాశాలు వుంటాయని అన్నారు. కేంద్రప్రభుత్వం నిర్వహించే పోటీపరీక్షలకు హిందీ తప్పనిసరని తెలిపారు. విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి తోడ్పడాలి

ప్రజాశక్తి - అద్దంకి

ఎసి మార్చురీ బహుకరణ

ప్రతి ఒక్కరు తమకున్న దానిలో సమాజ సేవకు, గ్రామ సేవకు తమ వంతు సహాయ సహకారాలు అందించినప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందని నాగులపాడు గ్రామానికి చెందిన మంగమూరు శేషగిరిరావు అన్నారు. కష్టకాలంలో మరో వ్యక్తికి సహాయ సహకారాలు అందించినప్పుడు గ్రామాభివృద్ధి జరుగుతుందన్నారు. నాగులపాడు గ్రామానికి చెందిన మంగమూరి శేషగిరిరావు, అరుణ దంపతులకు కలిగిన వినూత్న ఆలోచనను అమలు పరిచారు. కొద్దిరోజులు కిందట శేషగిరిరావు మాతృమూర్తి వృద్ధాప్య దశలో కన్నుమూయిగా మంగమూరి వెంకట స్వామి, రాములు జ్ఞాపకార్థం గ్రామంలో ఎవరైనా ఉపయోగించుకునే విధంగా రూ.60వేలు విలువైన మార్చురీ బాక్స్ ను పంచాయతీ కార్యాలయానికి అందించేందుకు కొనుగోలు చేసి గ్రామానికి తరలించారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో మాట్లాడుతూ గ్రామంలో అందరూ ఉపయోగించుకునే విధంగా ఈ మార్చురీ బాక్స్ ను పంచాయతీకి కుటుంబ సభ్యుల సహకారంతో అందించినట్లు తెలిపారు.

ఓటరు దరఖాస్తుల

విచారణను పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా కోసం వచ్చిన దరఖాస్తుల విచారణ వెంటనే పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. రంజిత్ బాషా తెలిపారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా ప్రక్రియపై నియోజకవర్గ ఎన్నికల అధికారులు, తహశీల్దార్లలో కలెక్టరేట్ నుంచి మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం కలెక్టర్ మాట్లాడుతూ విచారణ ప్రక్రియ తదుపరి వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయడానికి గడువు ముగియనుండగా నేటికీ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండడంపై అధికారులను నిలదీశారు ఓకే ఇంటిలో పదిమందికి మించి ఓటర్లు ఉంటే తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో విచారించి ధ్రువీకరిం చాలన్నారు. వారికి కొత్తగా ఇంటి నెంబర్లు కేటాయించాలని ఆదేశించారు. ఈనెల 15లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టంగా సూచించినప్పటికీ జిల్లా వ్యాప్తంగా 14 వేల ఓట్లు పెండింగ్ లో ఉండడం ఏమిటని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో పేర్లకు బదులుగా వివిధ రకాలుగా నమోదైన అక్షరాలను తొలగిం చాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే విచారించి పరిష్కరించాలని తెలిపారు. అత్యధికంగా పర్చూరు నియోజక వర్గంలో పెండింగ్ ఉండడంపై కలెక్టర్ అసంతప్తి వ్యక్తం చేశారు. పనిచేయకుండా అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఒక్కొక్క మండలంలోని అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పర్చూరు నియోజకవర్గంలో అత్యధికంగా 19,000 దరఖాస్తులు నేటికీ పెండింగ్‌లో ఉండడం ఏమిటని అధికారులను నిలదీశారు. అద్దంకి నియోజకవర్గంలో 8,133 దర ఖాస్తులు పెడింగ్‌లో ఉండగా అదే నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలంలో 1,296, బల్లికురవలో 890, జె.పంగులూరులో 1,000, కొరిశపాడులో 801 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండట మేమిటిని ప్రశ్నించారు. వేమూరు నియోజక వర్గంలో 4,137 దరఖాస్తులు పెండింగ్ ఉంటే, చుండూరు మండలంలో 1,139, అమర్తలూరులో 671, బట్టిప్రోలులో 1,247, కొల్లూరులో 1,152 పెండింగ్ లో ఉన్నాయన్నారు. బాపట్ల నియోజకవర్గంలో 7,000 దరఖాస్తులు పెడింగ్‌లో ఉన్నాయన్నారు. రేపల్లె పట్టణంలో 679, గ్రామీణ ప్రాంతంలో 809, చీరాల పట్టణంలో 420 దరఖాస్తులు పెడింగ్‌లో ఉన్నాయన్నారు. విచారణలో జాప్యం చేయరాదని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్. శ్రీధర్, డిఆర్‌ఒ ఎవిఎస్‌ఎన్.మూర్తి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

టిటిడి కల్యాణ మండపం

అభివృద్ధికి నిధులు మంజూరు : మంత్రి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలో సర్వాంగ సుందరంగా టీటీడీ కళ్యాణ మండపం రూపుదిద్దు కుంటోందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మంగళవారం తెలిపారు. ఇప్పటికే కళ్యాణ మండపం నిర్మాణం కోసం రూ.1.74కోట్లు మంజూరు అయ్యాయని చెప్పారు. వీటితో దాదాపు నిర్మాణం కూడా పూర్తి అయ్యిందన్నారు. అయితే గతంలో మంజూరైన డిజైన్ ప్రకారం కింది భాగంలో కల్యాణ మండపంగాను, రేకులతో నిర్మించిన ఫస్ట్ ఫ్లోర్‌లో భోజనశాల గాను ఉండేదన్నారు. దీనిని మార్పులు చేసి పై ఫ్లోర్‌లో కూడా రేకులు కాకుండా స్లాబ్ వేసి కింద భోజనశాలగా, పై ఫ్లోర్‌లో కల్యాణ మండపంగాను ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరినట్లు తెలిపారు. దీనికి గాను అవసరమైన రూ.60 లక్షలను టిటిడి నుంచి మంజూరు చేయించినట్లు, పరిపాలన అనుమతులు ఇస్తూ టిటిడి సిఇ ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు.

రూ.2కోట్లతో త్రిపురాంతకంలో టీటీడీ కల్యాణ మండపం

త్రిపు రాంతకంలో రూ.2కోట్లతో కల్యాణ మండపం నిర్మించేందుకు టీటీడీ అంగీకరించిందని మంత్రి తెలిపారు. అయితే ఇందులో 20 శాతం అంటే రూ.40 లక్షలు ప్రజలు వారి వాటాగా చెల్లించాల్సి ఉందన్నారు. మిగతా రూ.1.60 కోట్లు టిటిడి అందజేస్తుందన్నారు. కాగా యర్రగొండ పాలెంలో అదనపు ఫ్లోర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు త్రిపురా ంతకంలో కల్యాణ మండపం నిర్మాణానికి కృషి చేసిన మంత్రి సురేష్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

పత్తిని దున్నేస్తున్నారు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఖరీఫ్ సీజన్‌లో ముందస్తుగా సాగు చేసిన పత్తి వర్షా భావంతో ఎండిపోతుంది.దీంతో గంత్యరం లేక రైతులు పంటను దున్నేస్తున్నారు. ఆరుగాలం కష్టించి కంటికి రెప్పలా కాపాడుకున్న పతి పంట నీరు ఎండిపోవడంతో చేసేది లేక దున్నేస్తున్నారు.

మండల పరిధిలోని ఐనముక్కల గ్రామంలో ఖరీఫ్ ముందస్తు అదునులో 1,500 ఎకరాల్లో పతి పంటను సాగు చేశారు. ఎకరాకు రూ. 25 నుంచి రూ. 35 వేలు మేర పెట్టుబడి పెట్టారు. వాతావరణం అనుకూలించక పోవడంతో ఎకరాకు మూడు నుంచి నాలుగు క్వింటాళ్ల లోపే దిగుబడి వచ్చింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. క్వింటా పత్తి ధర గత ఏడాది ఇదే సీజన్‌లో రూ. 11 వేల నుంచి రూ. రూ.12,500 ధర పలకింది. ప్రస్తుతం రూ. ఐదు వేలకు మించి ధర లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరు లేక ఎండి పోవడంతో పత్తి పంటను దున్నేస్తున్నారు. ఈ విషయం గురించి వ్యవసాయాధికారి జవహర్‌లాల్ నాయక్‌ను వివరణ కోరగా జూన్, జులై నెలల్లో రైతులు పత్తి పంటను సాగు చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత సకాలంలో వర్షాలు కురవకపోవడంతో తోటలు బెట్టకు వచ్చి దిగుబడి తగ్గినట్లు తెలిపారు.

పత్తి పంటను దున్నేస్తున్న దృశ్యం

ప్రభుత్వం ఆదుకోవాలి

ఎస్ రామకొండయ్య, రైతు, ఐనముక్కల

పత్తి పంటను సాగు చేసి తీవ్రంగా నష్టపోయా. ప్రభుత్వం ఆదుకోవాలి. గత మూడు సంవత్సరాల నుంచి పంట సాగు చేసి నష్టపోతున్నా. ఈఏడాది కూడా అదే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యే శరణ్యం.

నిత్యావసరాల ధరలు పైపైకి

- పేదల ప్రజల జీవనం దుర్భరం
- పూట గడిచేందుకు కూడా అవస్థలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ధరల పెరుగుదల సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు చేస్తోంది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చాక వంటనూనె, కందిపప్పు, మినపప్పు ఇలా అన్ని నిత్యావసర ధరలతో పాటు, వంటగ్యాస్ ధర సైతం విపరీతంగా పెరిగింది. పన్నుల భారాలతో సామాన్య ప్రజల జీవనం దుర్భరంగా మారుతోంది. పూట గడవడమే కష్టంగా తయారైంది. కరోనా తర్వాత ఉపాధి దెబ్బతిని ఓ వైపు ఆర్థిక ఇబ్బందులు, మరో వైపు రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర ధరలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

ధరల పెరుగుదల ఇలా..

మార్కెట్‌లో నిత్యావసర ధరలు మండిపోతున్నాయి. వంటనూనె కిలో ప్యాకెట్ రూ.120 నుంచి రూ.130 పలుకుతోంది. మినప గుళ్ల కిలో రూ.150, పెసరపప్పు కిలో రూ.131, వేరుశనగ గుళ్ల కిలో రూ.160, బెల్లం కిలో రూ.60 పలుకుతుంది. వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.980 ఉంది. కూలీలు రోజంతా కష్టపడి పనిచేస్తే రూ.400 నుంచి రూ.500 కూలి రావడమే గగనంగా మారింది. నెలలో సగం రోజులు పని దొరికితే గొప్ప అన్నట్లు పరిస్థితి ఉంది. కరెంటు బిల్లులు, పెట్రోల్ ధరలు, చెత్తపన్ను, నీటిపన్ను, జిఎస్‌టి ఇలా అనేక రకాల భారాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపాయి. దీంతో సామాన్యుల జీవనం భారంగా మారింది.

ఇష్టానుసారం ధరల పెరుగుదల..

వ్యాపార సంస్థలపై తనిఖీలు చేసే నాధుడే లేకపోవడంతో వ్యాపారస్తులు తమ ఇష్టానుసారం ధరలు పెంచేస్తున్నారు. ఓ దుకాణంలో ఉన్న రేటు మరొక దుకాణంలో ఉండడం లేదు. ఇదేమని ప్రశ్నిస్తే ఇష్టమైతే తీసుకోండి..లేకుంటే వెళ్లండి అంటూ దబాయిస్తున్నారు. దీనికి నకిలీ బ్రాండ్ సరుకులను పేదలకు అంట గడుతున్నారు.

ధరల్లో వ్యత్యాసం

పులిగుజ్జు నడిపి పుల్లయ్య, యర్రగొండపాలెం

చిల్లర సరుకుల దుకాణాలలో ధరల్లో వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. ఓ వస్తువుకు ఓ దుకాణంలో ఉన్న రేటు మరొక దుకాణంలో ఉండడం లేదు. ఇష్టానుసారం రేట్లు పెంచుతున్నారు. ఆదివారం అయితే ధలకు అడ్డు అదుపు లేకుండా రేట్లు పెంచుతున్నారు. అధికారులు తనిఖీలు నిర్వహించి నకిలీ వస్తువులతో పాటు అధిక ధరలు విక్రయి ఎస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

నకిలీ సరుకులు అంటగడుతున్నారు

ఉడతల దేవి, గృహిణి, తిరుమలగిరి కాలనీ

చిల్లర సరుకుల దుకాణాలలో నకిలీవి, నాసిరకం సరుకులు అంటగడుతున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే ఇవి మంచి సరుకులేనంటూ దబాయిస్తున్నారు. గత్యంతరం లేక వాళ్లు ఇచ్చిన సరుకులే కొనుగోలు చేయాల్సి వస్తోంది.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

కొత్తపట్నం : మండల పరిధిలోని గమండ్లపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పత్తిపాటి శ్రీనివాసరావు తెలిపారు. జె. పంగులూరు మండల పరిధిలోని బోదవాడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అండర్ -14 విభాగంలో కుమారి , లోకేష్, అండర్-17 విభాగంలో కూనంగారి విజయ్‌కుమార్ ,కేశవ, కుమారి ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు చుక్క వెంకటేశ్వర్లు, బండ్ల కిరణ్ కుమార్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ జంపాని బ్రహ్మయ్య అభినందించారు.

ఓటరు క్లెయిమ్స్

అభ్యంతరాలు పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఓటర్ల క్లెయిమ్స్ అభ్యంతరాలను పరిష్కరించినట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ వివరించారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ డోర్ టు డోర్ సర్వేలో సేకరించిన ఫారం-6, 7, 8లను మంగళవారం సాయంత్రానికి పూర్తి చేస్తామన్నారు. పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన రేషనలైజేషన్ ప్రక్రియను ఈనెల 22 నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తామని వివరించారు. ఓటరు గుర్తింపు కార్డుల మొదటి దశకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేదన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేథు మాధవన్, జిల్లారెవెన్యూ అధికారి ఆర్.శ్రీలత,అన్ని నియోజకవర్గాల ఎలక్షన్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్ తదితరుల పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్